VISALAANDHRA Phone No. 75301 ★★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704752

సంపుటి 26 సంచిక 86 | విజయవాడ 20—7—76 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7_50	రు. 8_10
3 నెలలకు	22_50	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

వియత్నాంచే థాయ్ జాలర్ల విడుదల నేడే

బాంకాక్, జూలై 19

20 మంది థాయిలాండ్ జాలర్లు 3 బోట్లను నేడు విడుదల చేయగలమని వియత్నాం తెలిపింది.

లావోస్ రాజధానిలోని థాయ్ రాయబార కార్యాలయం ద్వారా హనోయ్ నుండి అందిన లేఖ పై విషయాన్ని పేర్కొందని ఇక్కడి విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

ఒలింపిక్ క్రీడల మొదటి రౌండ్లలో భారత క్రీడాకారుల ముందంజ

మాంట్రియల్, జూలై 19

ఒలింపిక్ క్రీడలలో భారత క్రీడాకారులు నిన్న మొదటి రౌండ్‌లో ఒక పోటీలో మినహా అన్ని పోటీలలో గెలుపొందారు.

హాకీ పోటీలో భారత జట్టు ఆర్జంటైనా జట్టును 4_0 స్కోరుతో అవలీలగా ఓడించింది.

గ్రూప్ బాడింగ్ పోటీలలో రణధీర్ సింగ్ (సుంకర్) మొత్తం 75 పాయింట్లకుగాను 65 పాయింట్లు సాధించి మొదటి రౌండ్‌లో గెలిచాడు. ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయి

సెంటర్ షూటింగ్ 'స్కీట్' పోటీలో భారత వస్తాదు ఎస్. కె. రాయ్ నైజీరియాకు చెందిన వస్తాదును సులభంగా ఓడించాడు.

అయితే మరో భారత వస్తాదు మాతయ్య తూర్పుజర్మనీ వస్తాదు చేతిలో పాయింట్లపై ఓడిపోయాడు.

వైట్‌వెయిట్‌లో నడవ ఈవెంట్‌లో భారత దేశానికి చెందిన అబిర్‌మండల్ 85 కేజీల బరువు ఎత్తడంలో విఫలమై పోటీనుండి తొలగించబడాడు.

ఈత పోటీలో అమెరికాకు మూడు పతకాలు

200 మీటర్ల బట్టరీపై ఈత పోటీలో అమెరికా ఈతగాళ్ళు మొత్తం మూడు పతకాలను పొందించారు.

స్వర్ణ, రజత, కాంస్య పతకాలను అమెరికా ఈతగాళ్లు గెలుచుకున్నారు

బ్యాక్ స్ట్రోక్ ఈత పోటీలు సెమీ ఫైనల్స్‌లో అమెరికా ఈతగాళ్ళు నూతన ప్రపంచ రికార్డును నెలకొల్పారు.

జి. డి. ఆర్. కు స్వర్ణపతకం

600 మీటర్ల మెడలీ రిలే ఈత పోటీలో తూర్పు జర్మనీ మహిళలు తాము నెలకొల్పిన ప్రపంచ రికార్డును అధిగమించి స్వర్ణపతకాన్ని సాధించారు.

కీన్యా ఉపసంహరణ

ఒలింపిక్ హాకీ పోటీ ఆ నుండి కీన్యా ఉపసంహరించుకున్నది, దాని స్థానంలో బ్రిటన్ ఆడుతుందని పోటీల అధికారులు ప్రకటించారు.

అయితే కీన్యా స్థానంలో బ్రిటన్ ఆడటానికి అనుమతించరాదని అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ నిర్ణయించింది.

పాకిస్తాన్ గెలుపు

హాకీ పోటీలో "గ్రూప్ బి"లో పాకిస్తాన్ జట్టు బెల్జియం జట్టును 5.0 స్కోరుతో ఓడించింది.

పాక్ జట్టు కాప్టెన్ అక్బర్ కపీన్‌మూడు గోల్లు చేయగా, ఇనైడ్ రైట్ ఆడగాడు మంజూరు మిగిలా రెండు గోల్సు చేశాడు.

పశ్చిమజర్మనీ—న్యూజిలాండ్ పోటీ డ్రా

"పూల్ బి"లో పశ్చిమ జర్మనీ న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన పోటీ 1.1 స్కోరుతో డ్రాగా ముగిసింది.

వాల్లవ క్రికెట్ టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు

లండన్, జూలై 19

వచ్చే గురువారంనాడు లీడ్స్‌లో ప్రారంభం కానున్న ఇంగ్లాండి వెస్టిండీస్‌ల నాల్గవ టెస్టులో పాల్గొనే ఇంగ్లాండ్ జట్టును నిన్న ప్రకటించారు.

మూడవ టెస్టులో పాల్గొన్న జాన్ ఎడ్రిచ్ మెయిన్‌క్లోజ్‌లను తొలగించారు.

ఒలింపిక్ క్రీడలు

పతకాల వివరాలు

మాంట్రియల్, జూలై 19

ఇక్కడ జరుగుతున్న ఒలింపిక్ క్రీడలలో వివిధ దేశాలకు అందించిన పతకాల వివరాలు.

దేశం	బంగారం	వెండి	కాంస్యం	మొత్తం
సోవియట్	2	—	—	2
అమెరికా	1	2	1	4
తూర్పుజర్మనీ	2	1	—	3
హంగరీ	—	1	—	1
పోలెండ్	—	1	—	1
కెనడా	—	—	1	1
జపాన్	—	—	1	1
డెన్మార్క్	—	—	1	1
ఆస్ట్రియా	—	—	1	1

చట్టాల సవరణ తర్వాత త్వరలో పంచాయతీ ఎన్నికలు

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూలై 19

పంచాయతీ చట్టాలను సవరించినవెంటనే పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన సభలో ప్రకటించారు

సవరణలను శాసనసభ రెండు రోజులలో ఆమోదిస్తుంది. తర్వాత శాసనమండలి ఆమోదించాల్సి వుంది ఎన్నికలు జరిగేలోగా పంచాయతీ సమితుల పాలనను జిల్లా స్థాయి అధికారులకు అప్పగిస్తామని ప్రశ్నోత్తరాల సమయంలో జోక్యం చేసుకుంటూ ఆయన చెప్పారు.

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన సంఘాలు, పంచాయితీల సంఘాలూ ఏర్పరిచే ప్రతిపాదన లేదని అంతకుముందు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డికి పంచాయతీరాజ్ మంత్రి శ్రీ జానకిరావు లక్ష్మణదాసు సమాధానమిచ్చారు.

అడిషనల్ ఆఫీసర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించాలని ఆయా కలెక్టర్లు ఏర్పాటు చేసినప్పుడల్లా స్పెషల్ ఆఫీసర్ల కంట్రోలు కిందవున్న సమితుల సంఖ్య తగ్గిస్తున్నామని శ్రీ నాగిరెడ్డికి మంత్రి తెలిపారు.

స్పెషల్ ఆఫీసర్ అధికారం క్రింద వున్న సమితుల సంఖ్య రెండుకు మించరాదని శ్రీ నాగిరెడ్డి కోరారు. కొన్ని బోర్డుల ప్రతి ఆర్. డి. ఓ. క్రింద వున్న సమితుల సంఖ్య ఏడుకు మించి పోయిందని వరుసపుడు సభ్యులు ప్రశ్నించారు. సమితులను ఆర్. డి. ఓ లకు పరిమితం చేసే బదులు జిల్లా స్థాయి అధికారులకు పంచవచ్చునని వారు సూచించారు.

గిరిజనులకు వైద్యసాయం

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు వైద్యసాయం మెరుగుచేసే విషయం పై సమాధానం పేర్కొన్నామని వైద్య ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లు నేడు శాసన సభలో చెప్పారు.

సమాధానం అందిన తర్వాత ప్రతి జిల్లాలో ఒక ఆస్పత్రిని 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తామన్నారు.

ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ రజబ్ అలీ, కాంగ్రెస్ సభ్యులు శ్రీ నారాయణరెడ్డి ఉప ప్రశ్నలకు ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన పై సమాధానమిచ్చారు.

కమ్యూనిస్టు ఏజెన్సీ ప్రాంతంలో ఒక ఆస్పత్రి భవనం ఉంది. ఇదివరకే బ్రిటిష్ హయాంలో నిర్మించినది. ప్రతిరోజూ 150 మంది గిరిజనులు వైద్యంకోసం వస్తారు. ఈ భవనం ఇప్పుడు శిథిలస్థితిలో ఉందని శ్రీ రజబ్ అలీ మంత్రి దృష్టికి తెచ్చారు.

విశాఖపట్నం జిల్లా పాడేరు తాలూకా గిరిజన ప్రాంతంలో 4 డిస్పెన్సరీ బున్నాయనీ, వాటి మందులకోసం ఇదివరలో రు. 5 వేల గ్రాంటును రు. 7 వేలకు పెంచామనీ శ్రీ చిట్టినాయుడు ప్రధాన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

దక్షిణాఫ్రికాలోని శ్వేతజాత్యహంకార పాలక ముఠా యిటీవల జోహెన్‌బర్గ్ పట్టణ పరిసర ప్రాంతాలలో నల్లజాతి వారిపై తీవ్ర దౌర్జన్యకాండ జరిపింది. ఈ పాశవిక కృత్యాలకు 140 మంది బలి అయ్యారు. 1128 మంది తీవ్రంగా గాయపడ్డారు. జోహెన్‌బర్గు పరిసరప్రాంతమైన అలెగ్జాండ్రియాలో కాల్పులకు గురై మరణించిన నల్లజాతీయుని శవాన్ని ఈడ్చుపారేస్తున్న పోలీసులు —టాస్ ఫోటో

దక్షిణాఫ్రికా విద్యార్థుల నిరసనప్రదర్శనలు

ఆక్లాండ్ (దక్షిణాఫ్రికా) జూలై 19

గత నెల దక్షిణాఫ్రికా నల్లజాతి విద్యార్థులు అపార్థీడ్ అమలుకు వ్యతిరేకంగా మూకుమ్మడి హత్యకు నిరసనగా ఫోర్ట్‌హేర్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

సాపెటో నగరంపై తర్వాత విద్యార్థి జనరల్ అసెంబ్లీ సమావేశమైన విద్యార్థి ప్రతినిధుల మండలి పిలుపునిచ్చింది. గత నెల ప్రాణాలుకోల్పోయినవారి స్మృత్యర్థం ప్రార్థనలు జరపాలనీ, వారి కుటుంబాలకు సహాయ నిధి వసూలు చేయాలనీ విద్యార్థి నాయకులు ప్రతిపాదించారు. నాలుగు గంటల తర్వాత తర్వాత, వారు మరో సమావేశం జరపవలసిన శ్వేతజాతి అధికారుల ఉత్తర్వు జారీచేశారు.

పోస్టర్లు ప్రత్యక్షం

మ్యూడుంత్రికి రాత్రే యూనివర్సిటీ ఆవరణ అంతా నిరసన పోస్టర్లు, బ్యానర్లతో నిండిపోయింది. శ్వేతజాత్యహంకారాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. అధికార్లకుసహాయపడుతున్నకొందరిని 'తెల్ల వాడి యంత్రాంగానికి అమ్ముడుపోయిన మేధావులు' అని కొన్నిచోట్ల పోస్టర్లు వెలసియాయి.

కేప్‌టౌన్‌కు ఈశాన్యాన 800 కిలోమీటర్ల దూరాన ఉన్న ఫోర్ట్‌హేర్ యూనివర్సిటీలో 1100 మంది విద్యార్థులుంటారు. ఆఫ్రికన్‌ల ప్రధాన కేంద్రాల్లో ఇదొకటి

సాపెటోలో పోలీసు రాజ్యం

గత నెల విద్యార్థుల నిరసన ప్రదర్శనలు, పోలీసు హత్యాకాండ జరిగిన జోహన్స్‌బర్గు శివారు పట్టణం సాపెటోలో పోయిన గురువారం రాత్రి పెద్ద ఎత్తున తిరిగి నిరసన ప్రదర్శనలు జరిగాయి. "ఆందోళన, భీకరహం కొనసాగుతున్నాయని" ఆఫ్రికన్‌లను హెచ్చరిస్తూ వ్యవసాయశాఖమంత్రి జేమ్స్ క్రాగర్ ప్రకటించారు.

సాపెటోలో శ్వేతజాతి పరిపాలకులపై బుధవారం కొందరు కాల్పులు జరపగా ఆరుగురు గాయపడ్డారు. వెంటనే ఆ ప్రాంతంలోకి శ్వేతజాతివారు ప్రవేశించరాదని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. వీధి వీధికి పోలీసు గస్తీ దళాల నిరంతరం తిరుగుతున్నాయి.

జోహన్స్‌బర్గ్, రాజధాని ప్రిటోరియాలలో పోలీసు దళాలు సర్వసన్నద్ధంగా నిలిచాయి. వచ్చే మంగళవారం పాఠశాలలు తెరిచిన తర్వాత మరిన్ని "ఇబ్బందులు" వస్తాయని పోలీస్ కమిషనర్ ఆందోళన ప్రకటించారు.

గృహనిర్బంధంలో గాంధీజీ వారసులు

మహాత్మా గాంధీజీ వారసులైన నలదు గురికి పాస్‌పోర్టు నిచ్చేందుకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరాకరించింది.

వారు శ్రీమేవా రామగోవింద్, శ్రీమతి మేవా రామగోవింద్ విద్యలు. శ్రీమతి రామగోవింద్ గాంధీజీ మనవరాలు. అమె 5 సంవత్సరాల నిషేధం, గృహ నిర్బంధం కింద ఉన్నారు. నటాల్ ఇండియన్ కాంగ్రెస్ మాజీ నాయకుడైన అమె భర్త కూడా వదేళ్ళుగా నిర్బంధంలో ఉన్నారు. ఆమెపై రెండవసారి విధించిన ఐదేళ్ళ నిషేధం, గృహ నిర్బంధం ముగియటానికంటా రెండు నెలలు గడువుంది.

వారి పెద్దకొడుకు, విదేశాల్లో తమవు కొనేందుకు, మరొకనలుగురు పోకడులు, సోదరీమణులు తమను కలుసుకునేందుకు ఈ దంపతులు పాస్‌పోర్టు కోసం అడిగారు ప్రభుత్వం నిరాకరించింది.

ఇహలోకం

ఈ కంట్రీలో హిప్పీ ఉద్యమం మనకంటే ముందునుండే వున్నట్టుంది బాస్.

ఈ ఏడాది 32,40,000 టన్నుల ఆహార ధాన్యాల దిగుమతి

న్యూఢిల్లీ, జూలై 19

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (1976-77)లో 32,40,000 టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవటానికి సంబంధించి బార్టర్ విదేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంది

1976 ఏప్రిల్, నవంబర్‌ల మధ్యలో మొత్తం 31,80,000 టన్నులు గోధుమ, 0.71 లక్షల టన్నుల నియ్యం వాణిజ్య ప్రాతిపదికపై అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, మార్కెట్, బ్రిటన్, థాయిలాండ్‌ల నుండి రావచ్చునని భావించబడుతోంది. సహజ కార్యక్రమాల క్రింద ఒకదానిస్థానే మరొకటి యిచ్చే ప్రాతిపదికపై శ్రీలంకనుండి వచ్చే 0.16 లక్షల టన్నుల గోధుమ కూడా ఇందులో వున్నట్లు అధికారిక సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఒప్పందం చేసుకున్న దిగుమతులలో, అమెరికా మొత్తం 21,90,000 టన్నులు, ఆస్ట్రేలియా మొత్తం 8 లక్షల టన్నుల గోధుమలున్నాయి. కెనడా మార్కెట్ నుండి ఆయ్యే దిగుమతులు 12 లక్షల 50 వేలటన్నులు ఉంటుందని అంచనా.

1975-76లో మొత్తం ఆహార ధాన్యాల దిగుమతులు 74,20,000 టన్నుల మేర కుపున్నాయి. ఈ ఏడాది దిగుమతులు గతసంవత్సరం కన్నా చాలా తక్కువగా వుండగలదని యిక్కడి అధికార వర్గాలు తెలిపాయి 1976-77లో మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి 11 కోట్ల 80 లక్షల టన్నులు వుండగలదని అంచనా. తత్ఫలితంగా ఆహారధాన్యాల నిల్వల పరిస్థితి అత్యంత సంతృప్తికరంగానే వుంది

శ్రీ శివయ్యకు శాసనసభ శ్రద్ధాంజలి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 19

ఆంధ్రలో కమ్యూనిస్టు పుడ్యమ నిర్మాతకరి, వక్తగా ప్రఖ్యాతిపొందిన శ్రీ పులుపుల శివయ్య మరణానికి తీవ్ర సంతాపం ప్రకటిస్తూ రాష్ట్ర శాసనసభ శ్రద్ధాంజలి ఘటించింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ 1930 లోనే జైలుకు వెళ్ళిన స్వాతంత్ర్య యోధులని శ్రీ శివయ్య త్యాగాలను కీర్తించారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ తమలాటివారెందరినో కమ్యూనిస్టు ఉద్యమంలోకి ఆకర్షించిన నాయకుడని, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనూ, ఆతరువాత రాష్ట్రశాసనసభలోనూ సత్యముగా ఎంతో కృషిచేశారని జోహార్లర్పించారు. ఆయన రచించిన 'పలనాడు వెలలేని మాగజీనా' పాట ప్రతి తెలుగువాడి గుండెలో చిరకాలం నిలిచివుంటుందని అన్నారు.

శ్రీయుతులు చీకటి పరమానాయుడు, రంగదాస్, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, శ్రీరాములు, వి. వి. కె. రావు, శ్రీమతి తేజేశ్వరీబాయిలు తమతమ పార్టీలు, గ్రూపుల తరపున జోహార్లర్పిస్తూ ప్రసంగించిన అనంతరం స్పీకరు శ్రీ దశరథరామిరెడ్డి జోహార్లర్పించారు. అనంతరం సభ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది.

లిబరలైజ్డ్ పెన్షన్ వర్తింపులో జాప్యం

ఆర్థిక మంత్రి విచారం

హైదరాబాద్, జూలై 19

లిబరలైజ్డ్ పెన్షన్ పథకం, రిటైర్మెంటు ప్రయోజనాల సంబంధాలు విషయాల్లో ప్రభుత్వోద్యోగులకు, ముఖ్యోపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి జరుగుతున్న జాప్యానికి ఆర్థిక మంత్రి శ్రీ పి రంగారెడ్డి తమ విచారం వ్యక్తం చేస్తూ, ఆయా శాఖలను త్వరలో పై విషయాలు పరిశీలించవలసిందిగా కోరుతానని హామీ యిచ్చారు.

శ్రీ శ్రీరాములు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి జవాబిస్తూ ఉపాధ్యాయులకు కూడా వర్తించే దరఖాస్తు నిబంధనల సౌకర్యాలు ప్రస్తుతం విద్యాశాఖ పరిశీలనలో ఉన్నాయనీ, ఇతర సిబ్బందివిషయం ముఖ్యమంత్రి పాలనాశాఖ పరిశీలిస్తోందని చెప్పారు.

ఆర్థిక శాఖ మంజూరు చేసిన నిబంధనలు 1974 సెప్టెంబరు 27 వ తేదీన విడుదల చేసినట్లు చెప్పారు. (వి. వి.)

అముదాలవలసలో రోడ్డు బ్రిడ్జికి రు. 2.75 లక్షలు

హైదరాబాద్, జూలై 19

శ్రీకాకుళంజిల్లా అముదాలవలసలో రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు బ్రిడ్జికి రు. 2.75 లక్షల అర్థవుతుందని అంచనా వేసినట్లు, పబ్లిక్ వర్క్సుశాఖమంత్రి శ్రీ చనమోలు వెంకట్రావు తెలియజేశారు.

శ్రీ నరసింహారావు ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానంలో పై విషయం తెలిపారు.

నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం లభించడానికి ఇప్పుడు 15 లక్షల 66 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని మిగతా వ్యయం రైల్వే భద్రతానిధి నుండి వెచ్చించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. 1975 డిసెంబరులో మంజూరు లభించింది.

1975-76 లో 31 వేల రూపాయలు ఖర్చుచేశామని మంత్రి తెలిపారు.

పిచ్చివాళ్ల స్వర్గంలో సంగీత స్వరధుని

సంగీత స్వరధునికి ఆమహిళాభ్యుదయం చలిస్తుంది. ఆ రాగానికీ, ఆ తానానికీ, అనుగుణంగా ఆడుగులు వేస్తారు.

కానీ వీళ్ళంతా పెద్ద సత్యగ్రహులు కాదు. లొండాయి దగ్గరలో దేవ పద్మ విద్యానువర్తిలో వైద్యం పొందేవాళ్ళు. కళకద్వారా ఆరోగ్యాన్ని పెంచుకుంటున్న వాళ్ళు.

మానసికంగా దెబ్బతిన్నవారికి ముఖ్యంగా విరక్తాల బాధితులకు సంగీతంతో వైద్యం చేయడంలో ఎంతో సాధించామని ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. సంగీతంవల్ల రోగులు తమ గూడుల్లోంచి బయట పడగలారు. రోజువారీ వైద్యాన్ని మరింత సులభసాధ్యం చేయగలరని అన్నారు.

అయితే మానసిక రుగ్మతలకు గురయినవారిని సాధారణ జీవితంలోకి తేవడం మన దేశంలో బహు అరుదు. ఎందుకంటే దేశంలో తీవ్రమైన మానసిక రుగ్మతలతో బాధపడుతున్నవారు 60 లక్షల మంది ఉన్నారు. ఇంకా 30 లక్షల మంది చిన్న చిన్న మనోవ్యధలు, రోగాలకు గురైనవారున్నారు దేశంలో అక్కడక్కడ అంతంత మాత్రంగా ఉన్న ఆస్పత్రులు వీరి అవసరాలను బాగా తీర్చలేవని సమాచార్ సర్వేలో వెల్లడయింది.

అందని సౌకర్యాలు

దేశంలో పిచ్చివారికి వైద్యం చేసేందుకు వివిధ ఆస్పత్రుల్లో 2½ లక్షలమంది 3½ లక్షల పడకల అవసరం ఉండగా ఇప్పుడున్న పడకల సంఖ్య 24 వేలు 35 వేల మధ్య ఉంది అర్హత గల సైకియాట్రిస్టుల సంఖ్య 600 లకు మించి లేదు. అంటే ఈ సమస్య అందుకు కూడా మనం చేరలేదు.

కొన్ని సందర్భాల్లో పిచ్చివారిని సరైన సౌకర్యాలు లేక పిచ్చివారిని సరైన సౌకర్యాలు లేక పిచ్చివారిని సరైన సౌకర్యాలు లేక

విశాలాంధ్ర

1976 జులై 20 మంగళవారం

జాతీయబ్యాంకుల కృషి

దేశ పురోగతికి అతి కీలకమైన జీవనాడుల్లో బ్యాంకింగ్ వ్యవస్థ ఒకటి. 1969 జూలై 19న 14 బడా బ్యాంకుల జాతీయకరణ జరిగిన నాటినుండీ ఈ వ్యవస్థ జాతీయాభివృద్ధి రంగంలో గణనీయమైన పాత్ర వహిస్తూ వస్తున్నది. వేలకోట్ల రూపాయల ప్రజా ధనాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని స్వప్రయోజనాలకు, విపరీత లాభాలకు, దోపిడీకి, దేశ ఆర్థిక వ్యవస్థను వీల్చి పిప్పి చేసేందుకు ఉపయోగించుకొనే కొద్దిమంది గుత్త పెట్టుబడిదారులు, అభివృద్ధి నిరోధకులు ఎన్ని అవరోధాలు కల్పించినప్పటికీ, ఎన్ని అసంబద్ధ వాదనలు చేసినప్పటికీ, బ్యాంకుల జాతీయకరణ వైఫల్యం చెందుతుందని మోసపూరితమైన ప్రచారం చేసినప్పటికీ జాతీయ బ్యాంకులు అన్నివిధాలా దినదినాభివృద్ధి చెందుతున్నాయి.

జాతీయం చేయబడిన 14 బ్యాంకులకు 1969లో దేశవ్యాపితంగా 8 వేల బ్రాంచీలుంటే, యీనాడు ఏడు సంవత్సరాల కాలంలో 8 వేల బ్రాంచీలకు మరో 13 వేల బ్రాంచీలు కలిశాయి. మొత్తం డిపాజిట్లు మూడు రెట్లు పెరిగాయి. అంటే 1969 లో రు. 4646 కోట్లుండగా 1976లో యీ మొత్తం రు. 15056 కోట్లకు పెరిగింది. సగటున ప్రతిరోజూ ఐదు కొత్త బ్రాంచీలు తెరువబడుతున్నాయంటే, బ్యాంకింగ్ వ్యవస్థ విస్తరణ ప్రగతి ఎంత త్వరితగతిన సాగుతున్నదో సుస్పష్టం అవుతున్నది.

ఈ బ్యాంకులు కలుగచేసే పరపతి సౌకర్యాలు సామాన్య మధ్యతరగతి వర్గాలకు, వ్యవసాయదార్లకు, లఘుపరిశ్రమలకు, చేతివృత్తులవారికీ, స్వయం ఉపాధి కల్పన పథకాలక్రింద రుణాలు పొందే నిరుద్యోగ విద్యావంతులకు, ఇతర పేదవర్గాలకు అందచేయబడుతున్నా, పెరుగుతున్న డిపాజిట్లకు అనుగుణంగా, అలాగే అధికం అవుతున్న యీ వర్గాల అవసరాలకు అనుగుణంగా లభించడంలేదన్న విషయం అందరూ అంగీకరిస్తున్నారు. ఇంకా గుత్తపెట్టుబడిదారుల యితర ప్రయివేటు వ్యాపార సంస్థలవాటాయే అధికంగా వుంటున్నది. ఎవరి పట్టువల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో అసమానతలు పెరుగుతున్నాయో, వారికి బ్యాంకింగ్ వ్యవస్థలో బలమైన వాటావుండటం జాతీయకరణ లక్ష్యాలకు అనువైనఅంశం కానేరదు.

ఈ అసమానతలు గ్రామీణ ప్రాంత అవసరాలను పరిశీలిస్తే స్పష్టం అవుతాయి. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల సౌకర్యాలు లభ్యంకాని ప్రాంతాలు యింకా విస్తృతంగావున్నాయనీ, వ్యవసాయ రుణాలలో మూడింట రెండువంతులు యింకా వ్యవస్థాగతంకాని వనరులు - వడ్డీ వ్యాపారులు మొదలైన సాంప్రదాయక మార్గాల ద్వారానే లభిస్తున్నాయని కేంద్ర రెవిన్యూ, బ్యాంకింగ్ మంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జీ ప్రకటించారు. జాతీయం చేయబడిన వాణిజ్య బ్యాంకులు జాతీయ ఆదాయంలో సగానికి పైగా వుత్పత్తి కొనసాగిస్తూ 75 శాతం జనాభాకు జీవనభృతి కల్పిస్తున్న ఆ వ్యవసాయ రంగానికి మొత్తం వ్యాపారంలో 10 శాతానికి తక్కువే రుణాలు యిస్తున్నాయంటే, వ్యవసాయ రంగానికి న్యాయంగా రావాల్సిన వాటా ఎంత తక్కువగా వున్నదో విదితమౌతుంది. మనదేశంలో రైతాంగానికి యీనాడు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయల రుణము అవసరంకాగా, వ్యవసాయదారులు పొందుతున్నది కేవలం 1150 కోట్లు మాత్రమేనని అంచనా వేయబడింది. మన రాష్ట్రంలో రు 500 కోట్లు అవసరం వుండగా ప్రస్తుతం రు. 100 కోట్లు మాత్రమే అందచేయగలుగుతున్నామనీ, మిగతాది వడ్డీ వ్యాపారులమీద ఆధార పడవలసి వస్తున్నదని అంచనా వేయబడింది.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ రుణాలపై మారిటోరియం ప్రకటించిన దృష్ట్యా రుణ సౌకర్యాలకు అంతరాయం కలుగకుండా వుండేందుకు ఏర్పాటు చేయబడుతున్న గ్రామీణ బ్యాంకులతోసహా అన్ని పరపతి వనరులను సమన్వయంచేసి, గ్రామీణప్రాంత అవసరాలను తీర్చవలసిన అవసరం నేడెంతో వున్నది. అలాగే స్వల్పవడ్డీతో సమాజంలోని పేదవర్గాల అవసరాలను తీర్చి వారి జీవనోపాధికి తోడ్పడవలసి వున్నది.

జాతీయకరణలక్ష్యాల పరిపూర్తికై అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఎ ఐ బి ఇ.ఎ) చేసిన అనేక సూచనలను దృష్టిలో పెట్టుకొని రుణ విధానంలోనూ, వ్యవస్థాగతమైన విషయాలలోనూ ప్రగతిశీలమైన మార్పులు తీసుకురావడం అవసరం.

ఒక్క ఏడాదిలో కేరళ సాధించిన మహత్తర విజయాలు

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రకటించిన తరువాత కేరళలో ఏడాది గత కాలంలో, భూసంస్కరణల అమలు కార్యక్రమానికి పెద్ద దిక్పు వచ్చిందని ఒక పరిశీలన రుజువు అవుతుంది. బకాయీల వర్గాల పండితులకోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా, దట్టపరమైన చర్యలూ, తదితర చర్యలూ అనేకం తీసుకుంది. అటువంటి విజయాల్లో, కేరళ వ్యవసాయ కార్మికచట్టమూ, గ్రామీణ పరపతి సమీకరణా ముఖ్యమైన రెండు అంశాలు.

1975 జూలై 1వ తేదీ తర్వాత ప్రకటించబడిన అదనపు భూముల మొత్తం, అంతకు ముందుకాలం మంత్రిమండలినూ ప్రకటించబడిన మొత్తం భూపరిమితిని మించుతుంది. 1975 జూలై 1 నాటికి ప్రకటించబడిన మొత్తం భూపరిమితి 26 457 యకరాలు కాగా, ఆ రోజునుండి 1976 మే మాసాంతంలోగా ప్రకటించబడిన మొత్తంభూపరిమితి 36 400 యకరాలుంది.

కాగా యింతవరకు తేలిన మిగులు భూమి 62,867 యకరాలన్నమాట. అందులో 30 518 యకరాల భూమిని ఇంతవరకు స్వాధీనం చేసుకుంది. 13, 6 9 యకరాల భూమి యింతవరకు పంపిణీ చెయ్యబడింది. ఆ భూమిని పొందిన వారిలో 7598 మంది భూములేని షెడ్యూలు కులాలవారు 1313 మంది షెడ్యూలు తెగలవారూ 10 946 మంది యితర కులాలవారూ వున్నారు.

అదనపు యంత్రాంగాన్ని ఏర్పాటు చెయ్యడానికి గత సంవత్సరం ఆగస్టులో తీసుకున్న తర్వాత సత్వరితమే యీ మెరుగుదల, వీటిలో మిగులుభూమిని స్వాధీనంచేసుకోవడానికి పూర్వమున్న పార్టుటైము బోర్డుల స్థానంలో పూర్తి టైము బోర్డుల ఏర్పాటు ఒకటి. రాష్ట్రంలో యీనాడు 39 పూర్తి టైము తాలూకా ల్యాండ్ బోర్డులూ 18 పార్టుటైము బోర్డులూ వున్నాయి. మిగులు భూమిని స్వాధీనం చేసుకునేపనితో బోర్డులకు అప్పగించబడింది.

తాలూకా ల్యాండ్ బోర్డులు

కౌలుదార్లు, గుడిసెలవాసులూ (కుడికి దప్పుకార్లు) పొలాలపైన, స్థలాలపైన తమకు యీ మధ్యన కల్పించాలంటూ ల్యాండ్ ట్రిబ్యునళ్ల ముందు దరఖాస్తులు పెట్టుకొనివున్నారు. ఆ దరఖాస్తుల పరిశీలన త్వరగా జరిగేందుకు వీలుగా, 105 మంది అదనపు తహసీల్దార్లనియామకం, ఈవర్షాల్లో మరొకటి ఈ ట్రిబ్యునళ్ళలో సభ్యులుగా నియమించబడినఅధికారేతర సభ్యులకు ట్రిబ్యునళ్ళలో పనిచేసిన రోజులకు ఫీజు ముట్టజెప్పాలని కూడా నిర్ణయించబడింది. అంతేకాకుండా, ఈ ట్రిబ్యునళ్ళపని కుంటుపడకుండా అవిరామంగా జరిగేందుకు వీలుగా కొరమ్ నిబంధనలు కూడా సవరించబడ్డాయి.

ఈ ఏర్పాట్ల ఫలితంగా, ట్రిబ్యునళ్లు పరిష్కరించిన కేసుల సంఖ్య పెరిగింది. 1976 మార్చి 1 నాటి లెక్కలు పరిశీలిస్తే కౌల్దారీ చట్టం క్రింద 12 9 137 దరఖాస్తులూ, కుడికిదప్పు (గుడిసెవాసులు) చట్టం క్రింద 3 60 431 దరఖాస్తులూ విచారించబడ్డాయి. పోగా, సుమారొక పది లక్షలకు పైగా కౌల్దారుల దరఖాస్తులూ కేవలం 10 వేలకు పైగా మాత్రమే గుడిసెవాసుల దరఖాస్తులూ పరిశీలించబడాల్సి వున్నాయి.

ఈ పని పూర్తి చెయ్యడానికి, ప్రభుత్వం నిర్దిష్టమైన ఒక తేదీని పెట్టింది. 20 అంశాలకార్యక్రమం ప్రకటనానంతరం ల్యాండ్ ట్రిబ్యునళ్ళు నెలవారీగా పరిశీలించే దరఖాస్తుల సంఖ్య పెరిగింది. ఒక్కొక్క ట్రిబ్యునల్, ఒక్కొక్క నెలలో పరిశీలించే కేసుల సంఖ్య 1 0 నుండి 8 500 దాకా పెరిగింది. కొన్ని ట్రిబ్యునళ్ళు 800 కేసులను పరిశీలించిన సందర్భాలూ వున్నాయి.

ఈ సంవత్సరం మార్చినాటికి 17 లక్షల మందిదాకా, వారి కుటుంబాలతోసహా, భూ సంస్కరణల అమలుద్వారా, రాష్ట్రంలో లబ్ధిపొందారు. కేరళలో 1970 జనవరి 1 న భూ సంస్కరణచట్టం అమల్లోకి వచ్చిన దగ్గరినుండి భూస్వాములకు ఎటువంటి కౌలూ చెల్లించనక్కర్లేకుండా లాభపడిన 25 లక్షలమంది కౌలుదారులు యీ లెక్కలో లేరని గమనించడం అవసరం.

భూసంస్కరణల రంగంలో కేరళదే అగ్రస్థానం

ఈ దశలో, 3,044 మంది హరిజనులతోబాటు మొత్తం 4,238 మంది భూములులేని వ్యక్తులకు పాతుకు లాయకైన అటవీ భూములు అభించాయి.

ఈ ఏడాది మార్చి నెలలో, 'కనం' కౌలుదారీ చట్టం, కొన్ని తరగతుల దళారీచేతనమ్ కౌలుదారుల నుండి జెన్మీకరణమ్ను వసూలు చేయడం నిషేధించబడింది.

ఈ సంవత్సరం జరిగిన మరికొన్ని ముఖ్యాంశాలను ఈ క్రింద యిస్తున్నాం.

* 20 అంశాల కార్యక్రమం ప్రకటించబడటానికి ముందే కేరళలో ఒక లక్ష గృహాల నిర్మాణ పథకం అమలులోవుంది. వాటిలో యిప్పటివరకు 46 000 గృహాలు నిర్మించబడ్డాయి. ఈ 46 వేల ఇళ్ళలోనూ ఒక ఏడాదిపాటు గ్రామీణ రుణాలపై మారిటోరియం ప్రకటిస్తూ చట్టం చెయ్యబడింది. అలు తర్వాత ఈవెనులబాటును పొడిగించేందుకుగాను సమగ్రమైన ఒక చట్టం అలోచనలో వుంది.

మారిటోరియం కారణంగా ఏర్పడిన పరపతి కొరతను పూర్వేందుకుగాను ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో రాష్ట్రంలోని సహకార పరపతి సంఘాలు రుణసేకరణ పథకాన్ని అమలు జరిపాయి తద్వారా గ్రామీణ పేదల రుణావసరాలు తీరడంతోబాటు, వడ్డీ వ్యాపారస్తులు రంగంనుండి తొలగించబడ్డారు.

ఆ ప్రయత్నం ఫలితంగా రు. 26 43 కోట్ల డిపాజిట్లు లభించాయి ఈ మొత్తంలో 20 శాతం షెడ్యూల్డు కులాలకు, తెగలకూ కేటాయించబడ్డాయి.

* కట్టబడిన విదానం చట్టరీత్యా రద్దు చేయబడింది, జిల్లాలో యీ చట్టంఅమలుకుగాను విజిలెన్సు కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి కట్టుబాటువత్వంనుండి విముక్తి చెందినవారికి పునరావాసం కల్పించే పథకం మొదటి తయారవుతోంది.

గిరిజనుల భూములను కైంకర్యం చెయ్యడాన్ని నిషేధిస్తూ మరో చట్టం చెయ్యడాన్ని నిషేధిస్తూ గిరిజనులు అన్యాక్రాంత చెయ్యబడిన భూములను తిరిగి వారికి సంక్రమింపజేసే మరొకచట్టాన్నీ కూడా ప్రభుత్వం చేసింది.

* కేరళ వ్యవసాయ కార్మిక చట్టం అదర్శ ప్రాయమైన చట్టంగా పరిగణించబడింది. ఈ చట్టం వ్యవసాయ కార్మికుల వేతనాలను, వారి జీవన పరిస్థితులను క్రమబద్ధం చేసింది. తగాదాల పరిష్కారానికి, ప్రాపిడెంటు ఫండువంటి పారిశ్రామిక భద్రత సౌకర్యాలు అమలుకూ 1975 అక్టోబరు 2 న ఒక యంత్రాంగం అమల్లో కొచ్చింది.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనం కూడా 1975 సెప్టెంబరులో పెంచబడింది. తత్ఫలితంగా మామూలు వ్యవసాయపు పనులకు ఐదవ పనికి మగవారికి రోజుకు రు. 8 లు, తెలికపనికి మహిళలకు రు. 6 లు లభిస్తాయి. అన్ని రాష్ట్రాల కనీస వేతనాలకన్నా ఈ రేట్లెక్కువ.

* విద్యుదుత్పాదన విషయంలో, యీ సంవత్సరం ఏప్రిల్ మాసంలో ప్రధాని చేత ప్రారంభింపబడిన ఇడిక్కి జల విద్యుత్ కేంద్ర స్థాపన ఆత్యంత ప్రముఖ పథకం. ఇడిక్కి మొదటి దశకు సంబంధించిన రెండు జనరేటర్లు యిప్పటికే పనిచేస్తున్నాయి. మూడవ జనరేటరు త్వరలో నెలకొల్పబడుతుంది.

కేరళాష్ట్ర, విద్యుదుత్పాదక స్తోమతను, 1976 ఫిబ్రవరిముందు 62 3 మెగావాటుండగా యిప్పుడది 1011 5 మెగావాట్లకు పెరిగింది

వ్యవసాయ దారులకు పుష్కలంగా నీరూ,విద్యుత్తూ

ఒకే ఒక సంవత్సరంలో 65, 752 కొత్త విద్యుత్ సరఫరా కనెక్షన్లివ్వబడ్డాయి రోజు రోజుకూ కొత్త దరఖాస్తులు పెరుగుతున్నాయి కొత్త విద్యుత్ కనెక్షన్ల కోసం ఉన్నవాటి విస్తరణకోసం పిలిగా వస్తున్న డిమాండును తట్టుకునేందు కోసం. పరిశ్రమలు, స్థానిక సంస్థలు, బ్యాంకులు, వందాయతీలు మొదలైనవాటితో బాటు వాడకందార్లనుండి పెండింగు బిల్లు వసూలుచేసి పథకాన్నొకదాన్ని ఎలెక్ట్రిసిటీ బోర్డు ప్రవేశపెట్టింది. ఆ దిశగానే పేకరణ పథకం జులై 15న ప్రారంభింపబడుతుంది:

* నీటి పారుదల సౌకర్యాల రంగంలో, ఇంతకుముందే నిర్మాణంలోవున్న భారీ ప్రాజెక్టుల నిర్మాణ పరిపూర్తికి ప్రాధాన్యం కల్పింపబడింది. ఈ సంవత్సరం బడ్జెట్టులో నీటి పారుదల ప్రాజెక్టులకు కేటాయించబడిన మొత్తం రు. 14 కోట్ల నుండి రు. 18 4 కోట్లకు పెంచబడింది. అనుసంగా 8 600 హెక్టార్ల భూమి ఆయకట్టులోకి తీసుకురాబడుతుంది. 1 5 లక్షల హెక్టార్ల భూమిలో అదనంగా అధిక దిగుబడి వంగడాలు ఉపయోగపడతాయి.

ఈ సంవత్సరం జూన్ నెలలో చిమోనీ-ముప్లీ నీటి పారుదల ప్రాజెక్టు పని ప్రారంభమైంది. తిరువనంతపురం జిల్లాలోని యీ ప్రాజెక్టు నిర్మాణం రైతుల చిరకాల వాంఛలను తీరుస్తుంది. రు. 50 కోట్ల పథకం యిది. ఈ ప్రాజెక్టుమొదటి దశ పూర్తి అయినప్పుడు 11,000 హెక్టార్ల 'కోల' భూమి, 2000 హెక్టార్ల యితర వ్యవసాయక భూములూ సాగులోకి వస్తాయి. 77 వేల అన్నుల తిండి గింజలు అధికంగా పండుతాయి.

రాష్ట్రంలోని ప్రభుత్వరంగ పరిశ్రమలన్నింటి యాజమాన్యం లోనూ కార్మికుల భాగస్వామ్యం అమలులోకి వచ్చింది రాష్ట్ర రవాణా కార్పొరేషను, ఎలెక్ట్రిసిటీ బోర్డు కూడా వీటిలో వున్నాయి.

దీనికిగను పథకం గత సంవత్సరం ఆగస్టులోనే తయారు చెయ్యబడింది. ట్రేడ్ యూనియన్లతో సంప్రదించిన మీదట యీ పథకం అమల్లోకి వచ్చింది. ఒక అపెక్సు కమిటీ కూడా అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ పూర్వానుమతి పొందని లే-అఫ్‌లు, లాకౌట్లూ, నిషేధించబడ్డాయి.

*పంచాయితీ ప్రాంతాల్లో చిరు పారిశ్రామికవాడల ఏర్పాటుకొక ఉద్యమం గత అక్టోబరు చివర ప్రారంభమై పురోగమిస్తోంది. ఒక్కొక్కదానిలో పదిని చిన్న పరిశ్రమలు గల 11 పారిశ్రామికవాడలతో ప్రారంభమైన యీ పథకం క్రింద, ఈ ఏడాది అక్టోబరులోగా 100 మినీ(చిరు) పారిశ్రామికవాడలు స్థాపించాలని సంకల్పం.

ప్రతి మేజరు మునిసిపాలిటీలోనూ, ఒక్కొక్క దానిలో 25 పారిశ్రామిక యూనిట్లు కలిగిన పెద్ద పారిశ్రామిక వాడలను నిర్మించే పథకం మరోకటుంది. ప్రతి జిల్లా కేంద్రంలోనూ పారిశ్రామిక వాడలు నిర్మించాల్సిన పథకం కూడా ఈ జిల్లాలో రూపొందించబడింది ఎలెక్ట్రిసిటీ బోర్డు, ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వంటి ప్రభుత్వరంగ సంస్థల అవసరాలను తీర్చేందుకుగాను పలు అనుబంధ పరిశ్రమల నిర్మాణానికిగూడా మరోపథకం అలోచనలో ఉంది

రాష్ట్రంలో చిన్న పరిశ్రమల పరిరక్షణకుగాను, రాష్ట్రంలో ప్రభుత్వమూ, ప్రభుత్వరంగమూ చేసే కొనుగోళ్ళు చిన్న పరిశ్రమలకే కేటాయించబడ్డాయి

20 అంశాల పథకం ప్రకటించబడిన తర్వాత కొద్ది కాలానికే, కేరళలో చేనేత పరిశ్రమ రక్షణకోసం, మూడేళ్ళలో రు. 21 కోటు ఖర్చయ్యే పథకం మొకదాన్ని కేరళ ప్రభుత్వం కేంద్రానికి సమర్పించింది.

* అప్రెంటిస్ పథకం అమలులో ప్రగతి కనిపించింది

1975 జూన్ లో 1,897 మంది అప్రెంటిసులు శిక్షణ పొందుతుండగా, యీ ఏడాది జూన్ నెలలో ఈపథకం క్రింద 4 011 మంది శిక్షణ పొందుతున్నారు.

* బుక్ బ్యాంకుల పథకం మేరకు యీ యేడాది నాలుగు లక్షల మందికి పైగా విద్యార్థులు లాభం పొందుతారు. 1975 సెప్టెంబరులో ప్రారంభింపబడిన ఈపథకం ఈ మేనెలాఖరునాటికి 11,188 స్కూళ్ళకి విస్తరింపబడింది. ప్రస్తుత సంవత్సరం 47 కాలేజీల్లోను, 16 పాలిటెక్నిక్‌లలోనూ బుక్ బ్యాంకు పథకం ప్రారంభింపబడింది.

2,345 స్కూలు సహకార సంస్థల ద్వారా, విద్యార్థులకు పుస్తకాలూ, స్టేషనరీ సామానూ రాయితీ రేట్లకు సప్లయ్ చెయ్యబడుతున్నాయి. వీటిలో దాదాపు సగం, గత ఒక్క ఏడాదిలోనే ప్రారంభింపబడ్డాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో, యీ సహకార సంస్థల ద్వారా, సుమారు రు. 1 కోటి విలువైన స్టేషనరీ సామాను విద్యార్థులకు సప్లయ్ చెయ్యబడుతుందని తలపబడుతోంది. పాత్య పుస్తకాలధరలూ, నోట్ బుక్కు ధరలూ గణనీయంగా తగ్గించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డిపోల్ద్వారా కూడా నోటుబుక్కు (చౌకగా)నమ్మకంగా అమ్మబడుతున్నాయి.

* పోతే ధరల విషయం అవసర పదార్థుల ధరలు పెరగకుండా నిలబాటు చెయ్యబడ్డాయి.

రాష్ట్రంలో సమర్థమైన ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ అమలు జరపబడింది.

రాష్ట్రంలో 12, 900 చిల్లర డిపోలతో రేషనింగు వ్యవస్థ పటిష్టంగా వుంది. వాటిద్వారా రేషన్ కార్డుదారున్న 36 లక్షల కుటుంబాలకు కనీసావసర వస్తువులు కనీస ధరలకు అందిస్తున్నాయి.

పోయిన ఏడాది వియోజనానికి 80 గ్రాములున్న బియ్యంరేషన్ ఈసంవత్సరం ప్రస్తుతం 139 గ్రాములకు పెరిగింది. దీన్ని బట్టి రాష్ట్రంలోబియ్యం సప్లయ్ పరిస్థితిలో ఎంతమెరుగుదల వున్నదీ బోధపడుతుంది. గత సంవత్సరం యిదే కాలంలో బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం ధర రు 5లు దాకా వున్నదల్లా ఈ ఏడాది రు. 2 50 కి తగ్గిపోయింది.

రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషను తండి గింజలు, పప్పులు, తదితర అత్యవసర వస్తువులు కొనుగోలు అమ్మకం రంగంలో నానాటికి అధికంగా ప్రవేశించడంతో, ధరలను అదుపులో పెట్టడంలో కృతకృత్యమైంది



"భూమిలేనివారికి భూమి" పథకంక్రింద లాభపడిన పేదలు భూమిని బాగుచేసుకుంటున్న దృశ్యం

లండన్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచి

న్యూఢిల్లీ జులై 18

బ్యాంకుల జాతీయకరణ ఎనిమిదవ వార్షికోత్సవం పురస్కరించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ లండన్‌లో ఒక బ్రాంచిని ప్రారంభిస్తుంది.

భారత్‌కు మరింత విదేశీ మారకద్రవ్యం సంపాదించి పెట్టేందుకు భారత ఎగుమతులను పెంపొందించేందుకు యీ బ్రాంచి కృషి చేస్తుంది.

వాణిజ్యం, భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలకు సంబంధించి విదేశీయులకు, విదేశాలలోని భారతీయులకు యీ బ్రాంచి సలహాలు విస్తుందని బ్యాంకు విడుదలచేసిన ప్రకటన తెలిపింది

రు. 8 వేల బంగారు ఆభరణాలు స్వాధీనం

విమాన ప్రయాణికురాలివద్ద

మద్రాసు, జులై 18

సింగపూర్ నుండి విమానంలో యీక్కడికి వచ్చిన ఒక మహిళ నుండి నేడు కస్టమ్స్ అధికారులు రు 8 వేల విలువగల ఇరవై ఆభరణాలు, రెండు వాచీలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ వస్తువులను ఒక పౌడర్ పౌడర్ డబ్బాలో దాచినట్లు విమానాశ్రయం కస్టమ్స్ అధికారులు చెప్పారు.

ప్రధాని చే పునరావాస కాలనీల సందర్శన

న్యూఢిల్లీ, జులై 18

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఉత్తర ఢిల్లీలోని, మంగోల్‌పురి, తదితర ప్రదేశాలలోని పునరావాస కాలనీలను సందర్శించారు.

[illegible] ఎదురుగా ఉన్న [illegible] నుండి దిగి ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను విని పరిశీలించారు.

గీత కార్మికుల అభ్యున్నతికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

ప్రకాశంజిల్లా గీత కార్మిక మహాసభలో

శ్రీ ధర్మ భిక్షం విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, జులై 19

చేనేత కార్మికులతో సమానంగా గీత కార్మికుల సొసైటీలకు ఆర్థిక పాయం అందచేయాలని నూటికి అయిదు శాతం వస్తు రద్దుచేయాలని ఇటీవల యిక్కడ జరిగిన ప్రకాశంజిల్లా గీత కార్మిక మహాసభ డిమాండ్ చేసింది.

మహాసభకు శాసనసభ్యులు శ్రీ కాటూరి నారాయణస్వామి అధ్యక్షతవహించారు.

ప్రదేశ్ గీత కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ వి ధర్మభిక్షం ప్రసంగిస్తూ గీత కార్మికులకు షెడ్యూలు కులముల క్రింద చేర్చి వారితో సమానమైన విద్య వుద్యోగ, గృహ తదితర సౌకర్యాలు కల్పించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గీత కార్మికుల ఆర్థికాభివృద్ధికై ఒక ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయవలసిందిగా అయన ప్రభుత్వాన్ని కోరారు. గీత కో-ఆపరేటివ్ సొసైటీల ఆదాయంపై ప్రభుత్వం విధించిన ఆరు శాతం వస్తు తొలగించాలని, గీత కాంట్రాక్టులు గీత కార్మికులకే వర్తింపచేయాలని అయన సూచించారు.

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ నారాయణస్వామి ప్రసంగిస్తూ గీత కార్మికులు తమ ఆర్థికాభివృద్ధికై సంఘంగా సహకార సంఘాల నెలకొల్పుకోవాలని కోరారు.

ప్రకాశంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మిరియాల వెంకట సుబ్బయ్య పండేకమిస్తూ గీత కార్మికుల అభ్యున్నతికి చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మిక సంఘం బలపరుస్తుందన్నారు.

ప్రకాశంజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు [illegible] అంకయ్య, శ్రీ [illegible] చంద్రశేఖరరావు శ్రీ అంకెం [illegible], శ్రీ ఎనుమల సూర్యనారాయణలు ప్రసంగించారు.

నూతన కార్యవర్గం

అనంతరం జిల్లా గీత కార్మిక సంఘ కార్యవర్గానికి అధ్యక్షులుగా, శ్రీ కడియాల వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా, శ్రీ పాగోలు శ్రీరాములు, కార్యదర్శిగా శ్రీదొంతాఅల్లూరయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ యం. చంద్రశేఖరావులను మహాసభ ఎన్నుకుంది.

వచ్చే జులై నాటికి 200 పారిశ్రామిక వాటికలు

కేరళ గ్రామీణప్రాంతాలలో

కోజికోడ్, జులై 18

వచ్చే సంవత్సరం జులై నాటికి కేరళలోని గ్రామీణ ప్రాంతాలలో 200 పారిశ్రామిక వాటికలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కమిషనర్ శ్రీ యస్. కృష్ణకుమార్ చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో సత్వర పారిశ్రామికాభివృద్ధికి అలమైన పునాదిని నిర్మించాలన్న లక్ష్యసాధనలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమై వుందని అయన చెప్పారు.

కోడికోడ్ జిల్లా చిన్నతరహా పారిశ్రామిక పేర్తలసమావేశంలో ప్రసంగిస్తూ అయన పై విషయం తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో, పరిశ్రమలను నెలకొల్పాలనే ఉత్సాహం పారిశ్రామిక పేర్తలలో కనిపిస్తున్నదని అయనన్నారు.

పై లక్ష్య సాధనకు ప్రణాళికా సంఘం నుండి ప్రత్యేక సాయం లభించాలనీ ప్రభుత్వం ఆశిస్తున్నది. ప్రపంచ బ్యాంకు సాయం పొందేందుకు కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ఇళ్ళ కప్పుకు వినియోగించే నూతన పదార్థం

కేరళలో ప్రాయోగిక ప్రాజెక్టు

కొచ్చిన్, జులై 18

కేరళలో నెలకొల్పనున్నట్లు కేరళ గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ యం. యస్. గోవిందన్ నాయర్ నేడిక్కడ తెలియచేశారు.

ఈ ప్రాజెక్టు నెలకొల్పటానికి సంబంధించిన రెండు జనరేటర్లు యిప్పటికే పనిచేస్తున్నాయి. మూడవ జనరేటరు త్వరలో ఏర్పాటుకాగలదని లాంచింగ్ జరుగుతున్న ఈ ప్రాజెక్టును వచ్చేనెలాఖరులో ప్రారంభించనున్నారు.

కాలికటలో నెలకొల్పనున్నట్లు కేరళ గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ యం. యస్. గోవిందన్ నాయర్ నేడిక్కడ తెలియచేశారు.

ఈ ప్రాజెక్టు నెలకొల్పటానికి సంబంధించిన రెండు జనరేటర్లు యిప్పటికే పనిచేస్తున్నాయి. మూడవ జనరేటరు త్వరలో ఏర్పాటుకాగలదని లాంచింగ్ జరుగుతున్న ఈ ప్రాజెక్టును వచ్చేనెలాఖరులో ప్రారంభించనున్నారు.

బీరుట్‌కు తూర్పున సిరియా సైన్యాలు

పాలస్తీనా ప్రతినిధి విమర్శ

బీరుట్, జులై 18

సిరియా సైన్యాలు నేడు బీరుట్‌కు తూర్పున గల వ్యూహ ప్రాంతంలోకి చొచ్చుకొని వచ్చాయని పాలస్తీనా ప్రతినిధి ఒకరు నేడు విమర్శించారు

మిలటరీ వర్గానికి చెందిన ఫలాంగిస్టు రేడియో కూడా సిరియా సేనల కదలికను తెలియచేసింది.

సిరియా ఆక్రమణ దళాలు డమాస్కస్ కీలక జాతీయ రహదారి ద్వారా చేరుకున్నాయనిపాలస్తీనా ప్రతినిధి పేర్కొన్నారు.

స్పెయిన్ నగరాలలో బాంబు పేలుళ్ళు

మాడ్రిడ్, జులై 18

మాడ్రిడ్, స్పెయిన్‌లోని మరో రెండు నగరాలలోని ప్రభుత్వ భవనాలు, స్థానిక దేవాలయాలలో బాంబు పేలుళ్ళు సంభవించాయి

బాంబు పేలుళ్ళలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. మాడ్రిడ్‌లో ఒక వంతెనపై కాపలాకాస్తున్న పోలీసులు ఒక యువకుడిని అరెస్టు చేశారు

ఇటీవలనుండి వివిధ వర్గాలకు చెందిన తీవ్రవాదులు ఉద్యమానికి చెందిన భవనాలు ప్రభుత్వ ఆస్తులపై ఈ పేలుళ్ళు సంభవించాయి.

ఖైదీల పునరావాస కాలనీల సందర్శన

న్యూఢిల్లీ, జులై 18

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు [illegible] ఖిచిపూర్, మంగోల్‌పురి, తదితర ప్రదేశాలలోని పునరావాస కాలనీలను సందర్శించారు.

[illegible] ఎదురుగా ఉన్న [illegible] నుండి దిగి ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను విని పరిశీలించారు.

భిన్నసంగీత రీతులతో అష్టావధానం చేసి శ్రోతల్ని మైమరపించిన హనుమంతాచార్

వేదికనుండి వేణుగానం ప్రాణ్యంగా వినబడుతోంది. ఆ ముసలికాని మార్యాదికి తన్యయాయ్యారు శ్రోతలు. తీరా చూస్తే వేదికపై వేణువు నెవ్వరూ గానం చేయటంలేదు!

తెల్లని గాంధీ టోపీ మోకళ్లు దాటిన తెల్లని కోటు. తెల్లని పంచతో - నల్లని రూపంతో, రాజకీయ నాయకులూ కనిపించే శ్రీ హనుమంతాచార్ యూనివాక్స్ వాద్యంపై వేణుగానం పలికిస్తున్నారు.

గాత్ర సంగీతం-వాద్య సంగీతం-గాయకుని వాద్య సంగీతంతో అనుపరించటం- "యూనివాక్స్"వంటి

నిధుల కొరతవల్ల 5 వ ప్రణాళికలో విద్యా కార్యక్రమాలకు ఆటంకాలు

—విద్యాశాఖ సలహామండలి తీర్మానం

న్యూఢిల్లీ, జులై 18

అయిదవ ప్రణాళికలో విద్యా కార్యక్రమాలు, లక్ష్యాలు విధుల కొరతవల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయి

విద్యాశాఖ కేంద్రసలహాదార్లు స్టాండింగ్ కమిటీ ఒక తీర్మానంలో ఈ విషయం వెల్లడించింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ అధ్యక్షత వహించారు.

అయిదవ ప్రణాళిక ముసాయిదాలో కేటాయించిన రు. 1726 కోట్లలో కూడా యింకా తగ్గిపోయిందని, ప్రస్తుత పరిస్థితులలో అయిదవ ప్రణాళికలో విద్యాశాఖకు కేటాయించే మొత్తం రు. 1200 కోట్లు మాత్రమే వుండవచ్చు.

ఈ విధుల కేటాయింపు నార్గత ప్రణాళిక కేటాయింపులకు ఏమాత్రం ఎక్కువగా లేదని తీర్మానం పేర్కొంది.

ఆర్థిక యిబ్బందుల వల్లనే 104243 విద్యాసద్దతిని అమలుపరచడంలో యిబ్బందులు ఎదురౌతున్నాయని, యూనివర్శిటీ స్థాయిలో రీసెర్చిని ప్రోత్సహించడం, గుణాత్మక మార్పులను తీసుకోవడానికి అడంకులు ఏర్పడుతున్నాయని తీర్మానం తెలిపింది.

ఈ విధుల కొరతను తీర్చేందుకు వెంటనే తీవ్ర చర్యలు తీసుకోవల్సి వుంది అయిదవ ప్రణాళిక అంతానికి విద్య పరిస్థితి అయిదవ ప్రణాళిక ప్రారంభంనాటి పరిస్థితి కంటే క్షీణించి పోతుందని కమిటీ అభిప్రాయపడింది.

అయిదవ ప్రణాళికలో విద్యపై నిర్లక్ష్యవైఖరి భవిష్యత్‌లో భారీకరణ తారాస్థాయి మొత్తం దేశంపై తీవ్రమైన ప్రభావాలను కలుగజేస్తుందని కమిటీ హెచ్చరించింది

ఈ సంవత్సరం, వచ్చే రెండు సంవత్సరాలలో విద్యకు గణనీయంగా అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కమిటీ విజ్ఞప్తి చేసింది.

104243 విద్యా పద్ధతి, నాన్ ఫార్మల్ విద్య, ఎలిమెంటరీ విద్య, యువజన కార్యకలాపాలు మొదలైన అంశాలపై కూడా స్టాండింగ్ కమిటీ తీర్మానాలను ఆమోదించింది.

జులై 14, 15 తేదీలలో యిక్కడ జరిగిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శులు, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌ల మహాసభ నిర్ణయాల ఆధారంగా విద్యాశాఖ సలహా కమిటీకి చెందిన వివిధ కమిటీలు ఈ తీర్మానాలను యింతకుముందు రూపొందించాయి.

చిన్న మొత్తాల పొదుపు పెరుగుదల

కలకత్తా, జులై 18

దేశంలో చిన్న మొత్తాల పొదుపు గణనీయంగా పెరిగిందని కేంద్ర ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి మణీంద్ర రోహతగి నిన్న ఇక్కడ తెలియజేశారు. 1974-75లో చిన్న మొత్తాల పొదుపు క్రింద 326 కోట్లు సమకూరగా 1975-76కు ఇది రు. 411 కోట్లకు చేరుకున్నదని అన్నారు. ఇది 1975-76 సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యం కంటే రు. 96 కోట్లు అధికమని అన్నారు.

నిర్బంధ డిపాజిట్‌నుండి మొదటి బాయిదా చెల్లింపులో కొంత మొత్తం పొదుపు చేయాలని ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి ఉద్యోగులనుండి మంచి ప్రోత్సాహం లభిస్తున్నదని అన్నారు

నిర్బంధ పొదుపుపై 12½ శాతం వడ్డీ

న్యూఢిల్లీ, జులై 17

నిర్బంధ పొదుపు పథకం క్రింద జమ కట్టిన కనీసపుభర్యంలో మొదటి బాయిదాగా ఈనెలలో తిరిగి చెల్లించే మొత్తాన్ని ఉద్యోగులు తమ ఎక్కౌంట్లలో నేవుంచుకొనడానికి ఇష్టపడితే ఆ మొత్తంపై 12½శాతం వడ్డీ ఇవ్వడం కొనసాగుతుందని అధికార ప్రకటనలో నేడు తెలియచేయబడింది

ఉద్యోగుల పదవీ విరమణ వరకు లేక ప్రభుత్వం నిర్ణయించే తేదీవరకు ఆ మొత్తాన్ని ఎక్కౌంట్లలో వుంచుకొనడానికి ఎంపిక చేసుకొనే అవకాశం వుంది.

ఉద్యోగులు ఎంపిక చేసుకొనేపక్షంలో తిరిగి చెల్లించే మొత్తానికి నిర్బంధ డిపాజిట్లకు వర్తించే పట్టం క్రింద వడ్డీ రేటుపై 2½ శాతం చెల్లింపబడుతుంది. ఇప్పుడు ఈ రేటు సంవత్సరానికి 10 శాతం వుంది.

అలా వుంచిన మొత్తం సాధారణ వడ్డీతో సహా ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడుగాని లేక పట్టం క్రింద ప్రభుత్వం ప్రకటించే తేదీనగాని చెల్లింపబడుతుంది

నిర్బంధ పొదుపు క్రింద జమకట్టిన కడపుభర్యం మొదటి బాయిదా క్రింద ఈ సంవత్సరం చెల్లించేమొత్తంతాడాదాపు రు 280 కోట్లు వుంటుంది

ఇండోనీషియాలో తూర్పు తిమూర్ విలీనం

సుహార్తో అధికార ముద్ర

జకార్తా, జులై 18

400 సంవత్సరాలపాటు పోర్చుగీసువలస పాలన క్రిందవున్న తూర్పు తిమూర్‌ను ఇండోనీషియా లో భాగంలో కలుపుకున్నది.

ఈ విలీనంపై ఇండోనీషియా పార్లమెంట్ రెండురోజుల క్రితం ఆమోదించిన బిల్లుపై అధ్యక్షుడు సుహార్తో నిన్న సంతకం చేశారు. దీనితో తూర్పు తిమూర్ ఇండోనీషియాలోని 27 వ రాష్ట్రంగా వ్యవహరించబడుతుంది.

తూర్పు తిమూర్‌పై ఇండోనీషియా ఆక్రమణను అక్కడి ప్రజలు, అతి కొద్దిమంది తీవ్రంగా ప్రతిఘటించడం, ఇండోనీషియా సేనల దాడిని తిమూర్‌లోని ఫ్రెటెలిన్ ప్రతిఘటించగా వేలాదిమంది మరణించడం పాఠకులకు విదితమే.

6 లక్షల 50 వేల జనాభాగల తూర్పు తిమూర్ తాత్కాలిక ప్రభుత్వ అధ్యక్షుడ్ని గవర్నర్‌గా సుహార్తో నియమించారు. ఆగస్టు 3 వ తేదీన తిమూర్ రాజధాని దిలీలో పీఠిదూరా ప్రమాణస్వీకారం చేస్తారు.

తిమూర్‌కు కావలసిన విధులు, అక్కడి బ్యాంకులు ఉపసంహరించిన డబ్బు చెల్లింపులపై పోర్చుగీస్‌తో ఈ దేశం తిరుపు ఇండోనీషియా చర్చించనున్నది.

రిక్షాడ్రైవర్లకు రిక్షాలు మంజూరు

రాజమండ్రి, జులై 19

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో భాగంగా స్థానిక పిండిగేటు ప్రాంతి పట్టణంలోని 10 మంది రిక్షా కార్మికులకు రిక్షాలు యిచ్చింది. బ్యాంక్ మేనేజరు శ్రీ బదిరీనారాయణ రిక్షాలను అందజేశారు.

రిక్షా డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఆళ్ళ సూర్యారావు 10 సూత్రాల కనుగుణ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి అందించే పథకాలను రిక్షాకార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ కొరళ్ళ శ్రీరామమూర్తి, బ్యాంక్ ఎంప్లాయీస్ పెన్షనర్స్ కార్యదర్శి శ్రీ వి. పోసుమంతరావు హాజరైనారు.

రుణాలను సక్రమంగా తిరిగి చెల్లిస్తున్న సన్నకారు రైతులు

నల్గొండలో

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, జులై 19

జాతీయబ్యాంకులనుండి తీసుకున్న రుణాలను పేదప్రజలు చిత్తశుద్ధితో తిరిగి చెల్లిస్తున్నారని నల్గొండలోని కెనరా బ్యాంకు మేనేజరు వెల్లడించారు.

నల్గొండలోను, చుట్టువల్లప్రాంతాలలోను 5 ఎకరాలలోపువున్న 100 మంది సన్నకారు రైతులను ఎన్నుకుని ఎకరాకు రు. 400 చొప్పున కెనరా బ్యాంకు వారికి సంబంధించిన రుణాలను యివ్వడం గత జనవరిలో 1 లక్ష 20 రూపాయల మొత్తాన్ని అందచేసింది మే నెలాఖరులోగానే ఈరైతులందరూ మొత్తం రుణాలను చెల్లించారు.

జిల్లాకలెక్టర్ శ్రీ టి నాగిరత్నం చొరవవల్ల పై పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. నల్గొండ కెనరా బ్యాంకు బ్రాంచి ఈ పథకాన్ని అమలు జరిపింది.

ఇంకా నిరక్షరాస్యులు చేయబడుతున్న సన్నకారు రైతులు

చిత్తశుద్ధితో సక్రమంగా తిరిగి చెల్లిస్తున్నప్పటికీ, నల్గొండలోని యితర ప్రాంతాలలోని సన్నకారు రైతులను యింకా నిరక్షరాస్యులు చేయడం జరుగుతోంది ఉదాహరణకు, నాగార్జునసాగర్ రోడుపైవున్న నుల్లేపల్లిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక నూతన బ్రాంచీని ప్రారంభించింది. ఇక్కడి బ్రాంచి మేనేజరు సంవత్సరాన్ని రైతులకు అమలుకాలేని చుండి సంబంధ రుణాలను ఇవ్వడం జరుగుతోంది. ఈ బ్యాంకు రుణాలందుకున్న 214 మంది రైతులలో 5 ఎకరాలలోపు వున్నవారు 27 మంది కూడా లేరు.

వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి: 2½ ఎకరాలలోపువున్న 7 గురు రైతులకు 4 వేలు, 2½ 5 ఎకరాల మధ్యవున్న 20 మంది రైతులకు రు 13 వేలు 5-7½ ఎకరాల మధ్యవున్న 17 మంది రైతులకు రు. 14 వేలు, 7½ 10 ఎకరాల మధ్యవున్న 20 మందికి రు 16 వేలు, 10 ఎకరాలపైన వున్న 150 మందికి రు. 2 లక్షల 20 వేల రుణాలను అందచేయడం జరిగింది.

అఫ్రికా దేశాలకు వాల్డీమ్ విజ్ఞప్తి

బోన్న జులై 18

సోదర భావం, పరస్పర అవగాహన దృష్టితో మాంటియల్ ఒలింపిక్ క్రీడల్లో పాల్గొనవల్సిందిగా క్రీడలను బహిష్కరించిన ఆఫ్రికాదేశాలకు ఐ రా వ, ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డీమ్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకు తమ కృషిని కొనసాగించాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి, దీనికి సంబంధించిన అన్ని వర్గాలవారికి కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ కనుమల అభివృద్ధి పథకం

పాల్ఘాట్, జులై 18

గిరిజనుల జీవన పరిస్థితిని మెరుగుపరచేందుకు పశ్చిమకనుమల అభివృద్ధిపథకం క్రింద రు. 3 కోట్లు వ్యయమయ్యే పునరావాస కార్యక్రమం రూపొందించబడింది

ఈ పథకం క్రింద 140 హెక్టార్ల ప్రభుత్వ అటవీ ట్రాక్టులు సహకార వ్యవసాయ క్షేత్రాల క్రిందకు తీసుకరాబడతాయి. ప్రణాళికా సంఘం ఆమోదం లభించిన ఈ పథకం క్రింద గిరిజనులకు అదు వాకన వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై శిక్షణ ఇవ్వబడుతుంది.

ముస్లింమైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి

హైదరాబాద్ మహాసభ ఆమోదించిన పత్రం విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ జులై 19

రాష్ట్రీ జనాభాలో ముస్లింలు 10 శాతానికి పైగా వున్నారు. వారికి కొన్ని విశిష్టమైన ఆర్థిక, సాంస్కృతిక సమస్యలున్నాయి. వాటిపై కేంద్రీకరించి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని ముస్లిం మైనారిటీ ప్రజల సమస్యలపై ప్రజాతంత్ర శక్తుల ఆధ్వర్యాన ఇక్కడ జరుగుతున్న మహాసభ ఆమోదించిన ప్రకటన విజ్ఞప్తి చేస్తున్నది.

ప్రకటన ఇంకా క్రిందివిధంగా తెలియజేస్తున్నది :

అనేక ప్రజాతంత్ర శక్తులు ఇదివరకే కొన్ని సమస్యలను ముందుంచాయి. వాటిని పరిశీలించాల్సి వుంది. 20 అంశాల కార్యక్రమం మైనారిటీలతో సహా బలహీన వర్గాల ప్రజలలో ఆశలను కల్గించింది. ఈ కార్యక్రమం అమలు ప్రజాతంత్ర ప్రగతిని మరింత ముందుకు తీసుకుపోతుంది.

ముస్లిం మైనారిటీ ప్రజల ఆర్థిక, సాంస్కృతిక సమస్యలపట్ల కేంద్రీకరించే బట్టు ప్రజాతంత్ర శక్తులు తప్పనిసరిగా కృషి చేయాలి. దానివల్ల ముస్లిం మైనారిటీ ప్రజలు ప్రజాతంత్ర ఉద్యమంలో మరింత విశ్వాసం, ఉత్సాహంతో భాగస్వాములయ్యేందుకు తోడ్పడుతుంది.

హిందూ మతోన్మాద శక్తుల నుండి ముస్లింలకు రక్షణ కల్గించాలి. అత్యవసర పరిస్థితి ప్రకటన జరిగినప్పటినుండి పాసిస్టు వ్యవస్థపై విద్వేషం, మతోన్మాద శక్తులపై విముఖత దేశంలో మత కలహాలు దుర్ఘటన ఒక్కటికూడా సంభవించలేదు. పాసిస్టు శక్తులు కొంత దెబ్బ తిన్నాయి కానీ అవి తమ కార్యకలాపాలను యింకా కొనసాగిస్తూనే వున్నాయి. ఆ శక్తులను పూర్తిగా నిర్మూలించడం అవసరం.

ముస్లింల లోని బలహీనవర్గాలు, చేతివృత్తుల వారు, వ్యవసాయ కార్మికులు, రిక్షా డ్రైవర్లు, చిల్లర అమ్మకందారులు, మొదలైన వారికి కూడా విద్యారంగంలోను, ఉపాధి కల్పనకు అవ్వు లివ్వడంలోను, వెనుకబడిన తరగతులకు అందుబాటులో వున్న సౌకర్యాలన్నిటినీ కలిగించాలి. షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ వద్దతలోనే మైనారిటీ అభివృద్ధి కార్పొరేషన్ నెలకొల్పాలి.

2 ముస్లింలు ఎక్కువగా మురికివాడలలో నివసిస్తుంటారు. కాబట్టి వారికి ఇతర వెనుకబడిన తరగతుల వారితో బాటుగా ఇళ్ళస్థలాలు కల్పించాలి. గ్రామీణ ప్రాంతాలలోని షెడ్యూలు కులాల వారికి, ఇతర వెనుకబడిన తరగతుల వారికి ఇళ్ళ స్థలాల కేటాయింపు నిమిత్తం ఇంత శాతం చొప్పున కేటాయించాలని ప్రభుత్వం స్థిర పరచింది. అదే విధంగా ముస్లింలలోని బలహీన వర్గాలకు ఈ సౌకర్యాలు కల్గించాలి

3. సెక్యులర్ విధానాలనుఅవలంబించాల్సి వున్నప్పటికీ, ఉద్యోగాల భర్తీలను భర్తీచేసే అధికారులకు మరి, మత భావాలుండటంవల్ల ఆ ప్రభావం నియామకాల్లో పడు తోంది. కాబట్టి ప్రభుత్వాలు వాటి ఉపాంగాలు ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగాల నియామకాల విషయంలో శ్రద్ధ, పక్షపాతం లేకుండా చర్యలు తీసుకోవాలి.

4. రాజ్యాంగంలోని 345 అర్టికల్స్‌ను ఉపయోగించి అధికారభాష పద్దంలో ఉర్దూకు పట్టబద్ధస్థానాన్ని కల్పించడం ద్వారా విద్యా పరిపాలనా రంగాలలో ఉర్దూకు చట్టరీత్యా సముచిత స్థానాన్ని కలిగించాలి ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టాన్ని సవరించాలి

అన్ని రాష్ట్రాలలోను ఇలా చేయాలని లేదుగాని ఎక్కడలో కూడా రాష్ట్రపతి 347 అర్టికల్ క్రింద ఎక్కడైతే ఉర్దూ మాట్లాడే ప్రజలు హెచ్చుగా నివసిస్తున్నారో అక్కడ ఉర్దూనువినియోగించాలని ఆదేశిస్తూ ఉత్తర్వు జారీ చేయాలి.

5. హామీల అమలుకు కేంద్రంలో మైనారిటీల కమిషనర్‌ను, రాష్ట్రాలలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలి

ప్రజాతంత్ర శక్తులు బలపడినప్పుడే ముస్లిం మైనారిటీ సమస్య పరిష్కారం సాధ్యం దీనివల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి కొన్ని మత శక్తులు బోధించే నెర్పాటు భావాన్ని తొలగించడానికి వీలు పడుతుంది. పాసిజం మతోన్మాద శక్తుల పర్యావరణ మైనారిటీల ప్రయోజనాల దృష్ట్యా అవసరం. ఈ దుష్టశక్తులను ఓడించేందుకు జరిగే కృషిలో ప్రజాతంత్ర శక్తులలో భాగంగా ముస్లింలు కూడా ఉత్సాహంగా పాల్గొనాలి

బాపట్ల తాలూకా వ్యవసాయ కార్మిక సదస్సు

తెనాలి జులై 19

బాపట్ల తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సదస్సు ఈ నెల 10 వ తేదీన పొన్నూరు శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రములో జరిగింది ఈ సదస్సుకు 16 గ్రామాలనుండి 125 మంది కార్యకర్తలు హాజరైనారు. సదస్సుకు శ్రీ ముద్రబోయిన కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ బొడ్డు కృష్ణానందం సదస్సును ప్రారంభిస్తూ దేశవ్యాపితంగా వ్యవసాయ కార్మికఉద్యమం వ్యాప్తి చెందుతున్న తీరును, ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభ నిర్ణయాలను వివరించారు. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఈదర పాండురంగారావు అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత రాష్ట్రప్రభుత్వం జారీచేసిన చట్టాలు, వాటిని వ్యవసాయ కార్మికులు అమలు జరిపించుకోవలసిన అవసరాలను, అమలు జరిగితే వచ్చు ప్రయోజనాలను వివరించారు.

ముదివర్తి, మాతవరం, విరుప్రోలు గ్రామాలలో దేవాదాయ ధర్మాదాయ భూములలో అనేక సంవత్సరాలుగా విరాసముంటున్న పేద వ్యవసాయ కార్మికులకు ఆ స్థలాలను మంజూరు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం జోక్యం చేసుకొని కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయించాలని, 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేయుటకు గ్రామస్థాయిలో ప్రజా కమిటీలను నిర్ణయించాలని తీర్మానించారు.

భూమిపై హక్కుదారుని నిర్ణయించే అధికారం రాష్ట్ర సర్వే ఉద్యోగుల సంఘం తృతీయ మహాసభ విజ్ఞప్తి

బందరు, జులై 19

భూమి సర్వే, ఆసామి యాజమాన్య హక్కును నిర్ణయించేది న్యాయ సర్వే శాఖ కాగా, ఆ భూములపై యాజమాన్య హక్కును నిర్ణయించేది రెవిన్యూ శాఖగా వుందని, ఈ విచిత్రమైన ద్వంద్వవిధానాన్ని రద్దుచేసి పరిపాలనా సౌలభ్యం, విశ్వసనీయత పెంపొందడానికు వీలుగా భూములపై హక్కుదారుని నిర్ణయించే అధికారంకూడా పూర్తిగా సర్వే శాఖకే సంక్రమింపచేయాలని ఈ నెల 10 వ తేదీ నుండి మూడు రోజులపాటు ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం తృతీయ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

భూమి రికార్డులను, భూమి వాస్తవ పరిస్థితులకు పొంతనలేకుండా వుంటున్న ప్రస్తుత దుస్థితి వివరించి నిత్యం జరిగే మార్పులతో ప్రామాణికమైన సర్టిఫికెట్ భూమి రికార్డులను తయారుచేసి భూసంస్కరణల పథకం విజయవంతం చేయుటకు కాలూకా, రెవిన్యూ డివిజన్ స్థాయిల్లో ప్రతి జిల్లా యూనిట్‌కు అదనంగా 120 మంది సర్వే ఉద్యోగులను నియమించాల్సిందిగా మహాసభ ఏక గీవంగా తీర్మానించింది.

నాన్‌గజిటెడ్ ఉద్యోగులందరికి బదిలీలు రెవిన్యూ శాఖలోనే పరిమితం చేయాలని, ఇరువైపుల గడిచిన సర్దుబాటు చేయవలసిన కాలాలకు ఉద్యోగులకే ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాళీగా వున్న పోస్టులో రిక్రూట్ చేసి అయిన ఉద్యోగంలో భర్తీ చేయాలని, సంఘ కార్యకర్తలపై పగ సాధింపు ఉద్దేశంతో జరిపే అన్యాయమైన బదిలీలను రద్దు చేసి, అసరిష్కృత సమస్యలన్నింటిని పరిష్కరించాలని మహాసభ కోరింది

ఇంకా మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు 1976 78 సంవత్సరాలకు ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు

అధ్యక్షులుగా శ్రీ పి. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. పట్టాభి రామయ్య, సహాయ అధ్యక్షులుగా శ్రీ కె. సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. విభ్రాణి, కోశాధికారిగా శ్రీ యం. శివ రామయ్య, కార్యవర్గసభ్యులుగా శ్రీయుతులు యం. గెడ్డన్న, యం. డి. రహుల్లా, యం. శ్రీధరన్‌లను ఎన్నుకొన్నారు.

కాకినాడలో మంచినీటి కొరత

కాకినాడ, జులై 19

గోదావరి తూర్పు కాల్వలో నీరు తగినంతగా లేనందున కాకినాడ మున్సిపాలిటీలో మంచినీటి కొరత ఏర్పడింది.

కేవలం త్రాగడంకోసమే వినియోగిస్తూ మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ అండ్ ఎక్స్‌అఫీషియో సెక్రటరీ శ్రీ యం. యస్. పరిప్రసాదరావు ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆ ప్రకటనలో ఉదయం 5.30 నుండి 8.30వరకుమాత్రమే వట్టణమంతటికీ మంచినీటిసరఫరావుంటుందని, ముఖ్యమైన రెండవ జోనల్ మరోగంట, జగన్నాథపురానికి ఉదయం 9.30 నుండి 11.30 వరకు మంచినీటి సరఫరా వుంటుందని తెల్పారు.

పబ్లిక్ వర్క్సు సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ యస్ వి. సుబ్బారాయుడు (విశాఖపట్టణం) మున్సిపల్ ఇంజనీర్ శ్రీ పి. వెంకటేశ్వరరావు సంప్రదింపులు జరిపి పైప్ వారి తోటలోని రెండు మిలియన్ బావులను బాగుచేయించడం, ఎలేరు నుండి సాంబమూర్తి రిజర్వాయర్‌కు నీరు తోడించడం, పట్టణంలో 400 పిల్లర్ పాయింట్సు వేయించడం మొదలైన ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడానికి నిర్ణయించినట్లు తెలుస్తోంది.

పిల్లర్ పాయింట్సు నిర్మాణం చురుకుగా కొనసాగుతున్నది.

కాకినాడ రేవునుండి రు. 22 కోట్ల విలువైన సరుకు ఎగుమతి

గత మే నెలలో రు 22 కోట్ల 82 లక్షల విలువగల 56 వేల ఒకవంద మెట్రిక్ టన్నుల సరుకును ఎగుమతిచేసి కాకినాడ రేవు కొత్త రికార్డును స్థాపించింది.

రు 32 లక్షల 65వేల విలువైన 2 వేల 1 6 మెట్రిక్ టన్నులయూరియా అదేనెలలో ఈ రేవులో దిగుమతి అయింది.

ఎగుమతి అయిన సరుకులో 20 వేల230 మెట్రిక్ టన్నుల కాకినాడ, 20వేల మెట్రిక్ టన్నుల అవుసు వున్నాయి

ఈ వివరాలు స్థానిక పోర్టు ఆఫీసర్ కెప్టెన్ ఎస్. వి. పి డె సత్యానారాయణమూర్తి విలేకరులకు వివరించారు. (వి.వి.)

సభలు-సమావేశాలు

విజయవాడ జిల్లా రైతు సంఘ కార్యకర్తల సమావేశం ఈ నెల 23 వ తేదీ ఉదయం 10 గంటలకు కడపమాదాలపార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

తీపవరం తాలూకా కమ్యూనిస్టుసమితి సమావేశం జులై 24 న జరుగుతుంది.

* * *

కడపజిల్లా అభివృద్ధి మహాసభ సన్నాహక సంఘం ఏర్పాటుకై యీనెల 25 వ తేదీ పాయంత్రం 4 గంటలకు కడప మునిసిపల్ టౌన్‌హాల్ లో సమావేశం జరుగుతుంది.

పెడ్యాలుతెగల్లో మత్స్యకారులను చేర్చాలి : నర్సాపురం సభ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

నర్సాపురం, జులై 19

మత్స్య కార్మికులను గిరిజన తెగలుగా పరిగణించాలని, 4 శాతం వడ్డీపై కార్పొరేషన్ ద్వారా అప్పులు మంజూరు చేయాలని మత్స్య కార్మికుల పిల్లలకు 10 వ తరగతి వరకు ఉచిత విద్య చెప్పించాలని, యింకా యితర సౌకర్యాలు కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సంఘ నాయకులు శాసన సభ్యులు శ్రీ పెదపాటి లక్ష్మణరావు ఇటీవల ఇక్కడ జరిగిన సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు శ్రీ తిరుమలశెట్టి పరమేశ్వరుడు అధ్యక్షత వహించారు. రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సంఘ నాయకులు శ్రీ వి. పి గోపాలరాజు స్వాగతం పలికారు

మత్స్య కార్మికులు వడీ వ్యాపారులు నిలువుదోపిడీకి గురికాబడుతున్నారు ఏటా రు 75 కోట్ల విలువైన జలసంపద పేరకోరబడుతున్నది దీనిపై 2 శాతం పన్ను వేస్తే రు. 1 50 కోటు ఆదాయం సమకూరుతుంది. దీన్ని విద్య వైద్య విజ్ఞాన, రణ సదుపాయాలకు వోచుకొని మత్స్య కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయుట వలన అనతికాలంలోనే వీరిని అభివృద్ధి చేయుటకు అవకాశం కలుగుతుంది దాన్ని ప్రభుత్వం సత్వరం చేపట్టాలి అని శ్రీ లక్ష్మణరావు వివరించారు.

మొత్తం ఆహార సమస్యలో సుమారు 5 వ వంతు మత్స్య సంపదద్వారా తీర్చబడుతుంది. ఇటీవల ప్రభుత్వం వలలపై పన్నులు తగ్గించింది. సంచార వైద్య సదుపాయం, లోతు సముద్రపు వేట శిక్షణ పరికరాలు, ఎక్కువ సంఖ్యలో చేపల్ని పట్టే కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం మొదలైన అంశాలను సత్వరం అమలు జరపాలని శ్రీ నాగిడి పాపయ్యమూర్తి అన్నారు.

500 పైబడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు వున్నాయని, వీటికి అప్పులు మంజూరు చాలా కష్టంగా వుంటున్నదని జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఒక్కొక్క డైరెక్టర్ను నియమించాలని కాకినాడ ఫిషరీస్ బ్రైవింగు కేంద్రాన్ని విస్తృత స్థాయిని, దీనిలో అభ్యర్థుల్ని చేర్చుకొనడంలో జరుగుతున్న అవకతవకల్ని సరి చేయుటకు ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ రేవు లక్ష్మీనర్సింహం అన్నారు.

పేరుపాలెం ఎమరీ మెన్ కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీని శక్తివంతంగా నడపడానికి ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ వడుగు శ్రీరామమూర్తి అన్నారు.

ఒక్కొక్క జిల్లాలో 3 లక్షల వంతకాలు దొన్నుల కృష్ణా ఏరు గోదావరిజిల్లాలలో మెమొరాండంపై పేరకరించాలని, పార్లమెంటు సమావేశానికి ప్రతినిధివర్గం ఢిల్లీ వెళ్ళి మత్స్య కార్మికులను బ్రైల్స్‌లో చేర్చించుటకు కృషి చేయాలని కార్యక్రమం తీసుకొన్నారు.

బ్యాంకులు చేసిన సన్నాహాల వినియోగం

శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 19

బలహీన వర్గాలవారికి అప్పులిచ్చేందుకు బ్యాంకులు చేసిన సన్నాహాలను పూర్తిగావినియోగించుకోవాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కోరారు.

బ్యాంకుల జాతీయకరణ ఏడవ వార్షికోత్సవం సందర్భంలో ఆయన సందేశం పంపుతూ, దేశంలో పరిపాలన, న్యాయ రంగాలకు చెందిన విషయాలు 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో చేర్చిన విషయాలలో ఈ లక్ష్యం చాలా ప్రాముఖ్యాన్ని కల్గి వుందన్నారు.

అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడిన రోడ్డు రవాణా, అటవీ పరిశ్రమలు, వ్యవసాయం లాంటి రంగాలకు బ్యాంకులు గత ఏడు సంవత్సరాలలో అందించిన రుణాల వల్ల గణనీయమైన పరిణామాలు వచ్చాయన్నారు అంతేకాకుండా దీనిపట్టిన విషయంలో, సాంకేతిక శిక్షణ పొందిన సిబ్బంది విషయంలో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు.

సాధించిన విజయాలను మాత్రమే దృష్టిలో ఉంచుకొనకుండా, బలహీనవర్గాలకు నిర్లక్ష్యం చేయబడిన వర్గాలకు రుణాలు అందజేయాలని బ్యాంకులను కోరారు.

ఒంగోలులో ఆర్థిక కార్యక్రమంపై సదస్సు

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, జులై 18

ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖ జిల్లా పౌర సంబంధాల సంయుక్త ఆధ్వర్యాన నూతన ఆర్థిక కార్యక్రమం, దాని ప్రగతిపై సదస్సును సోమవారం సి. యస్. ఆర్. శర్మ కళాశాలలోనిన్నసాయంత్రం నిర్వహించారు.

ఈసందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ డి పీతారామమూర్తి మాట్లాడుతూ, పన్నుకాడు రైతుల, యితర బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి పరచే నిమిత్తం దేశంలో 74 యస్. యస్ డి ఏ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఆంధ్ర ప్రదేశ్‌లో అలాంటిపథకాలు 7 ప్రవేశపెట్టారని తెలిపారు. వీటికై రు. 195 లక్షలను ఖర్చు పెట్టడం జరుగుతుందన్నారు.

రైతుల అవసరాలను తీర్చేందుకుగాను దేశంలోని వివిధ బ్యాంకులు రు. 627 కోట్ల 40లక్షలు సంపణీ చేశాయని పిండి కేటి బ్యాంక్ మేనేజరు వెల్లడించారు.

జిల్లా మహిళా సంక్షేమాధికారి శ్రీ మతి ఎ. పరోజినీదేవి మాట్లాడుతూ మహిళల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచేందుకుగాను 56 పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

గత సంవత్సరం వెనుకబడిన తరగతులకు రు. 18 లక్షలు సంపణీ చేయడం జరిగిందని శ్రీ వి నారదముని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలలో పెడ్యూలు కులాలవారికి రు. 26లక్షలు సంపణీ చేశారు.

లెక్చరర్ డాక్టర్ ధారా రామనాథ శాస్త్రి కూడా మా

ఆర్థిక కార్యక్రమం అమలుకు అధికార రాజకీయ స్వరూపంలో మార్పులు

విశాఖ సెమినారులో శ్రీ గౌరీమురహరి సూచన

విశాఖపట్నం, జులై 18

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా, విస్తృతంగా అమలు జరపడానికి అవసరమయితే అధికార, రాజకీయ స్వరూపంలో కొన్ని మార్పులు చేయాలని రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ గౌరీ మురహరి నేడిక్కడ సూచించారు.

నూతన ఆర్థిక కార్యక్రమం అమలులో అధికారుల, నిరంకుశాధికారుల వైఖరిలో మార్పు రావాలని, ప్రజల, అధికారుల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన ఉద్ఘాటించారు.

20 అంశాల కార్యక్రమం విజయాలు, లక్ష్యాలు అన్న అంశంపై ఆంధ్ర యూనివర్సిటీ, విశాఖపట్నం జిల్లా ఆర్థిక మండలి సంయుక్తంగా ఏర్పాటు చేసిన సెమినారులో ఆయన ప్రసంగించారు.

20 అంశాల కార్యక్రమం ఒక సమగ్రమైన, తీవ్రమైన పథకంకాక పోయినప్పటికీ సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని సాధించేందుకు ఒకకూలంకషమైన, విపరీతాత్మకమైన పథకానికి యిది పునాదివంటిదని, తీవ్రమైన కార్యక్రమాలకు యిది ప్రారంభమని శ్రీ మురహరి అన్నారు.

భవిష్యత్‌లో అభివృద్ధికి ఒక ప్రాతిపదికను ఏర్పరచడానికి అవసరమైన సమాజం, ఆర్థిక వ్యవస్థలలోని కాలంచెల్లిన విధానాలను రూపుమాపి ముందుకు పురోగమించడానికి 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ఒక చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నమని ఆయన చెప్పారు.

ఇటీవల తిరిగి పెరుగుతున్న ధరలను ప్రస్తావిస్తూ ధరలలో కొంత పెరుగుదల వున్నప్పటికి ఈ పెరుగుదల ఎన్నికలకి అత్యవసర పరిస్థితి ముందున్న ధరల స్థాయికి చేరుకోబోదని, అత్యవసర పరిస్థితి ధరల పెరుగుదలను అరికట్టిందన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ - చాన్సలర్ శ్రీ యం ఆర్ అప్పారావు ప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు.

గాలి మరచే విద్యుదుత్పత్తి

మాస్కో, జులై 18

సోవియట్‌లో ఏర్పాటుచేయబడిన ప్రత్యేక ఉత్పత్తి సంస్థ "తుఫాన్" గాలితో నడిచే విద్యుదుత్పాక యంత్రాలకి రూపకల్పన చేస్తున్నది

సోవియట్ భూభాగంలో వీచే గాలి మొత్తం శక్తి దాదాపు 10000 కోట్ల కిలోవాట్లు వుంటుంది.

గాలిచే నడిచే విద్యుత్ యంత్రాలను సోవియట్‌లోని దాలా ప్రాంతాల్లో వినియోగించుకునే అవకాశముంది. సోవియట్ సమాజాల్లో స్టెప్పీస్, కజక్‌స్తాన్, మధ్య ఆసియా, సైబీరియా తీర ప్రాంతాలు యిందుకు చెప్పుకోదగినవి.

జనరేటర్ల ఉత్పత్తిలో భారత్ పురోగతి

మంత్రి శ్రీ పాయ్ వివరణ

తిరువనంతపురం, జులై 18

డాయిల్లు, జనరేటర్ల ఉత్పత్తిలో ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలతో భారత్ సమానస్థాయికి చేరుకునే సమయం ఎంతోదూరం లేదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి ఎ పాయ్ నేడిక్కడ చెప్పారు.

మెదోవలన గురించి ఆందోళన చెందనవసరంలేదని, దేశంలో అనేకమంది నిరుద్యోగులైన ఇంజనీర్లు వున్నారని, వారిలో కొందరు వస్త్రాలనిలో ఉత్తీర్ణులైనవారున్నారని ఆయన అన్నారు

బీహార్‌లో అవినీతి ఉద్యోగుల ఏరివేత

పాట్నా, జులై 18

బీహార్ ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి ఉద్యోగుల ఏరివేత కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రారంభ మైంది

రాష్ట్ర విభాగాల గత వారంరోజులుగా జరిపిన దాడులలో అవినీతికి సంబంధించిన 2 7 కేసులను పట్టివేసింది. ఇందులో 41 మంది గజిటెడ్ ఉద్యోగులు, 195 మంది యన్. జి వోలు వున్నారు

రాష్ట్ర విజిలెన్స్ శాఖలో 91 కేసులను, విద్యుత్ శాఖలో 72 కేసులను పట్టివేశారు. లంచం తీసుకుంటుండగా ఇద్దరు గజిటెడ్ ఆఫీసర్లతోసహా 7గురు ఎత్తుత్వాధికారులను పట్టివేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి

రాష్ట్రంలోని 7 డివిజన్‌లలో అవినీతికి బలమైన కేంద్రాలలో విభాగ డివ్యూటీ కార్యదర్శుల పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయని ఆ వర్గాలు తెలిపాయి.

ఎయిర్ ఇండియాకు కేంద్రం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 18

ఇందోనేషియాలో ఇటీవల సంభవించిన భూకంపం వల్ల నష్టపడిన తారి సహాయార్థం ఇండోనేషియా రెడ్‌క్రాస్ సొసైటికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అందజేసిన 10 లక్షల విల్లర్ల అహారాన్ని బొంగాయి సింగపూర్ నగరాలలో ఉచితంగా రవాణా చేయవలసిందిగా కేంద్రప్రభుత్వం ఎయిర్ ఇండియాను కోరింది.

పింగపూరి నుండి జకార్తా రవాణాకు సింగపూరి రెడ్‌క్రాస్ సొసైటి ఏర్పాట్లు చేస్తుంది.

హోం మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జులై 18

హోం మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీని నేడు పార్లమెంటరీ శాఖ పునర్వ్యవస్థీకరించింది

హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ కమిటీ అధ్యక్షులుగా వుంటారు.

హోం శాఖ సేవ మంత్రి శ్రీ ఓం మెహతా డిప్యూటీ మంత్రులు శ్రీ మొహిసిన్, శ్రీ వి శంకరానంద్‌తోపాటు 18 మంది లోక్‌సభ సభ్యులు, 4 మంది రాజ్యసభ సభ్యులు సభ్యులుగా వుంటారు.

పునర్వ్యవస్థీకరించబడిన ఈ కమిటీ ప్రథమ సమావేశం ఈ నెల 20 న జరుగుతుంది.

నిరోధ్ ధర పెంపు

న్యూఢిల్లీ, జులై 18

నిరోధ్ డిపోహోల్డర్ల స్కీమ్‌ను మార్చాలని విధానం మెరుగుచేసి నిరోధ్ సంఖ్యను పెంచాలని ఆరోగ్య కుటుంబ నియంత్రణశాఖ నిర్ణయించింది.

ఇప్పుడున్న పద్ధతి ప్రకారం మంజూరైన డిపోహోల్డర్లకు, అంటే పోస్టాఫీసులు, సహకార సంఘాలు తదితర కేంద్రాలకు నిరోధ్‌లు ఉచితంగా సరఫరా చేస్తారు మూడు నిరోధ్‌లున్న పాకెట్‌ను వీడం పైసలకు అమ్మి వచ్చిన డబ్బు తాను ఉంచుకోవచ్చు.

అయితే ఈ పద్ధతి మారింది. మూడు నిరోధ్‌లున్న పాకెట్ ధర 12 పైసలకు పెంచారు కాని వీటికి సరఫరాలు ఉచితంగానే వస్తాయి అమ్మగా వచ్చిన డబ్బంతా వీరే ఉంచుకోవచ్చు

గ్రామాల్లో కిళ్ళీ షాపులు, టీ షాపులను కూడా డిపో హోల్డర్లుగా చేర్చుకోవాలని ప్రతిపాదించబడింది

ఆగస్టు 1 నుండి అమలులోకొచ్చే యీ పథకాన్ని ఒక ఏడాదిపాటు పరీక్ష చేస్తారు ఈ పద్ధతి వినియోగంపై కుటుంబ నియంత్రణ శాఖకు ప్రతి అర నెలకూ నివేదికలు పంపుతారు

రాష్ట్రంలో 556 గృహాల నిర్మాణం

గృహనిర్మాణాలపట్టణ అభివృద్ధి సంస్థచే

న్యూఢిల్లీ, జులై 18

గృహ నిర్మాణాలు, పట్టణాభివృద్ధి కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసిన ఐదు గృహ నిర్మాణాల పథకాల క్రింద 556 గృహాలు నిర్మించబడుతాయి.

ఈ మంజూరు చేయబడిన ఐదు గృహ నిర్మాణాల పథకాలు హైదరాబాదు, కరీంనగర్, నెల్లూరు, విజయవాడ, సూర్యాపేటలో నెలకొల్పబడ్డాయి.

ఈ పథకాల క్రింద నిర్మించబడిన 556 గృహాలలో 441 తక్కువ ఆదాయవర్గాల వారికి, 74 ఆర్థికంగా వెనుకబడిన వారికి, మిగతా 41 మధ్యతరగతి ఆదాయాల వారికి కేటాయిస్తారు.

దేశం మొత్తంమీద గృహనిర్మాణాలు, పట్టణాభివృద్ధి సంస్థ రు 1 కోట్ల ఖర్చుతో 21 గృహనిర్మాణ పథకాలను మంజూరు చేసినట్టు అధికార ప్రకటన తెలియజేస్తున్నది

ఇందులకు ఈ సంస్థ మంజూరుచేసిన రు 183 కోట్ల ఖర్చుతో నిర్మించిన గృహాల్లో 8 40,000 మంది నివసిస్తున్నారు.

కొత్త పథకాల క్రింద మొత్తం 5100 గృహాలు అన్ని రాష్ట్రాల్లోని 16 పట్టణాల్లో నిర్మిస్తారు.

ముఖ్యమంత్రికి మెమొరాండం

ఆలమూరు తాలూకాలో జప్తులను నిలుపుదలకై

ఆలమూరు, జులై 19

తూర్పుగోదావరిజిల్లా ఆలమూరు తాలూకాలో రోజుకూలు కారణంగా రెండవసంవత్సరం పంటపై రైతాంగంపై జప్తులు నిలుపుదల కొడుతూ ధరణేశ్వరంవద్ద ముఖ్యమంత్రికి పార్లమెంటు సభ్యులు శ్రీ యస్ వి పి పట్టాభిరామారావు, ఆలమూరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొరివాటియార్య నారాయణ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ జె వి బి చౌదరి, జిల్లాయువజన సమాజ్య సహాయ కార్యదర్శి శ్రీ జిల్లా వెంకట్రావులు మెమొరాండం సమర్పించి రైతాంగయొక్క పరిస్థితి వివరించారు.

రైతాంగం సమస్యలను పరిష్కరించవలసిందిగా కలెక్టరును ముఖ్యమంత్రి ఆదేశించారు. పంట పాడైపోయిన ప్రాంతాలలో రైతులపై జప్తులను నిలుపుచేస్తామని ప్రతినిధివర్గానికి జిల్లా కలెక్టరు హామీ ఇచ్చారు.

ప్రొద్దుటూరు తాలూకా విశ్వబ్రాహ్మణ సంఘ కార్యనిర్వాహకవర్గం

ప్రొద్దుటూరు, జులై 19

ప్రొద్దుటూరు తాలూకా విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం శ్రీ సుబ్బాచారి అధ్యక్షతన ఈ నెల 11 న జరిగింది

శ్రీయుతులు వి వి వీరాచారి, జి పుల్లయ్యాచారిమాట్లాడిన అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ ఎ. విరశేఖరాచారి అధ్యక్షులుగా, శ్రీ టి. వి. బ్రహ్మయ్యాచారి ఉపాధ్యక్షులుగా, శ్రీ యు సుబ్బాచారి, శ్రీ ఎ వి. సుబ్బారాయాచారి అర్గనైజరుగా, శ్రీ యం. యస్. వి బ్రహ్మయ్యాచారి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ జి. శంకరయ్యాచారి సహాయ కార్యదర్శిగా, శ్రీ టి గోవిందాచారి కోశాధికారిగా, మరో 14 మంది కార్యనిర్వాహక సభ్యులుగా కమిటీ ఎన్నికైంది.

మోడరన్ బియ్యం మిల్లు కార్మికుల విజయం

నెల్లూరు, జులై 17

నెల్లూరులోని మోడరన్ రైస్ మిల్లు మేనేజిమెంటువారు కార్మికులు యూనియన్ పెట్టుకున్నారనే కక్షతో తొలగించేశారు. యం. చంద్రమ్మ అను యిద్దరు స్త్రీ కార్మికులను, శ్రీమతి రమణయ్యఅనుకార్మికురాలినికలిపి నుండితొలగించారు. జిల్లా ఫ్యాక్టరీవర్కర్సు యూనియన్ యీ అక్రమానికి వ్యతిరేకంగా ఆందోళన చేసింది. ఈ ఆందోళన పరిణామంగా అయిదు వారాల గడిచాక ఆ యిద్దరు స్త్రీ కార్మికులను మేనేజిమెంట్‌వారు మరల ఎప్పటివలెనే తీసుకున్నారు. యూనియన్ ఆ యిద్దరు స్త్రీ కార్మికులకు అక్రమంగా పనినుండి విడిచిన రోజులకు జీతాలు కట్టి యివ్వాలని పట్టబట్టింది. చివరకు యీ విషయం ఈనెల 13 న నెల్లూరు పారిశ్రామిక సంబంధాల అధికారి దుట విచారించబడింది ఆ యిద్దరికి చెరి ఒక రెట్టెడి అయిదు రూపాయలు చెల్లించుటకు యజమానులు అంగీకరించారు శ్రీమతి రమణయ్యను పనిలో పెట్టుకొనే విషయం యీనెల 20 వ తేదీన తెలియజేస్తామని మేనేజిమెంటు చెప్పగా 20 కి వాయిదా వేయబడింది.

కార్మిక మంత్రికి ముఠా కార్మికుల మెమొరాండం

ఒంగోలు, జులై 17

ఒంగోలు తాలూకా ఏడుగుండ్లపాడు పి ఐ బి. కంపెనీ ముఠా కార్మికులు, ఎన్ టి సి. ముఠా మజ్దూర్లకలిసి రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్యకు ఒక మెమొరాండం సమర్పించారు.

ఏడుగుండ్లపాడులో పి. ఐ టి, ఎన్. టి సి యూనియన్లు ఎత్తివేశారని, కార్మికులకు చెల్లింపవలసిన గ్రాట్యుటీ చెల్లింపబడలేదని, ఈ రెండు కంపెనీల ముఠా కార్మికులు నిరుద్యోగంతో బాధపడుతున్నారని వారు తమ మెమొరాండంలో తెలిపారు.

అనకాపల్లి వ్యవసాయ కార్మిక సంఘం ఆదర్శ కృషి

అనకాపల్లి, జులై 18

అనకాపల్లి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కృషి ఫలితంగా తాలూకా పరిధిలో గ్రామాలలో మొత్తం 161 మందికి గేదెలు, 60 మందికి దున్నలు 8 మందికి గొర్రెలు, 62 మంది సన్నకారు రైతులకు వ్యవసాయ పరికరాలు, 20 మంది మహిళలకు కుట్టు మిషన్లు లభించాయి.

9 గ్రామాలకు యిప్పటికి పేదరైతులకు రు. 80 000 వ్యవసాయ రుణాలు యిప్పించటం జరిగింది

ఇంకా వివిధ గ్రామాలలో పేదలకు రుణాలు మంజూరై యివ్వవలసి వుంది.

ఈ ప్రజాహిత కార్యక్రమాలతోపాటు సంఘం విస్తరణ, వ్యవసాయ కార్మికులకూలి రేట్లసాధన కై కృషి చేయటంజరిగింది బి డి, వో, లేబర్ ఇన్‌స్పెక్టర్లకు పిటిషన్లు పెట్టటం జరిగింది.

ఈ కార్యక్రమాలకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె గోవిందరావు (జిల్లా రైతు సంఘ అధ్యక్షులు), శ్రీ వి. ఆర్. వల్లభన్ (తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు) నాయకత్వం వహించారు.

నిర్మల్ రిక్షా డ్రైవర్ల సంఘ సమావేశం

నిర్మల్ జులై 17

నిర్మల్ రిక్షా డ్రైవర్ల సంఘ సమావేశం ఈనెల 11వ తేదీన కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరిగింది.

సమావేశంలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎన్ రెడ్డి, శ్రీయుతులు ఎ. ఎస్. రావు టి. భూమారెడ్డి తదితరులు ప్రసంగించారు

ఆనంతరం సంఘం అధ్యక్షులుగా శ్రీ ఎం. వి మజీద్, ఉపాధ్యక్షులుగా శ్రీ బాబాగ్రీన్, కార్యదర్శిగా శ్రీ బోత్కె సహాయ కార్యదర్శిగా శ్రీ పేక్ సలామ్ కోశాధికారిగా శ్రీ ఉపర్లను, మరికొందరు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అస్సాం, మిజోరం బీహార్‌లలో వరదలు

పాట్నా జులై 18

అస్సాం, మిజోరం, బీహార్‌లలో వరదల పరిస్థితి మరింత ఉధృతమౌతోంది. అస్సాంలో బ్యారక్ దాని ఉపనదులు ఆహాబాద్‌వద్ద గంగా యమునా నదుల నీటి మట్టం పెరగుతోంది

గంగానది నీటి మట్టం పెరుగుతుండటంవల్ల వచ్చే రెండు రోజులలో పాట్నా, కోల్హార్ పరిసర ప్రాంతాలలో వరదలు మరింత విషమించే సూచనలున్నాయి.

వచ్చే 48 గంటలలో గంగ, సోన నదుల కాచ్ మోట్ ఏరియాలలో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వరద వాతావరణ పరిశోధన సంస్థ తెలిపింది.

లాల్ బేగాఘాట్ వద్ద గండక్ నది ప్రమాద స్థాయికి 25 సెంటీ మీటర్లు పైగా ప్రవహిస్తోంది.

మిజోరంలో వరదలు

బజల్, జులై 18

భారీ వర్షాలు పలితంగా మిజోరంలో పలు అనేక ప్రాంతాలలో వరదలు సంభవించాయి. కమ్యూనికేషన్లకు తీవ్ర అంతరాయం కలిగింది.

వరదలలో చిక్కుకున్నవారికి విమానాల ద్వారా గత శుక్రవారంనాడు 70 టన్నుల ఆహార పొట్లాలను అందించారని అధికార వర్గాలు నేడు తెలిపాయి

కమ్యూనికేషన్లకు అంతరాయం కలగటంతో ఎక్కడికి ఎన్ని బాధితులు కరవు ఆహార పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు విమానాల ద్వారా ఆహార పొట్లాలనందించారు.

కన్న, ఈ రోజు మరో 30 టన్నుల ఆహారాన్ని విమానాల ద్వారా వరదబాధితులకందించారు.

అస్సాంలో

గౌహతి, జులై 18

అస్సాంలోని కచార్ జిల్లాలో వరదల పరిస్థితి మరింతగా విషమించింది. బ్యారక్, దాని ఉపనదుల వరద నీటిలో మరికొన్ని ప్రాంతాలు మునిగిపోయాయి.

ఈ నదుల నీటిమట్టం పెరిగి దామాలిగూ, కల్కలిపుల్, పత్తర్‌కండిలవద్ద కట్టలు తెంచుకొని అనేక ప్రాంతాలను ముంచి వేశాయి, అనేక ఇండ్లు, వరి పంటకు భారీనష్టాలు సంభవించాయి.

జిల్లాలోని నదులన్నిటి నీటిమట్టం ప్రమాద స్థాయిని అధిగమించినట్లు పరిశీలించగా జిల్లాలోని అనేక ప్రాంతాలలో రోడ్లు కమ్యూనికేషన్లు నిలిచిపోయినట్లు అధికారవర్గాలు తెలుపుతున్నాయి

వరదలవల్ల నేడు నాలుగవ రోజు శివసాగర్ జిల్లాలో నూనె బావులున్నవి కమిషన్‌కు చెందిన బోర్డుల్లో, అంగూరి దామురీగోవన్, అక్క తదితర ఆయిల్ గనులలో ప్రత్యక్షాలు నిలిచిపోయాయి

నామరూపంలేని కిర్బండితో అక్కడ ప్రధాన గనులలో ఉత్పత్తి కొనసాగేటట్లు చూచేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయని కమిషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

గాల్కి, లక్వాల మధ్య రోడు సంబంధాలు తెగిపోవటంతో గాల్కినుండి లక్వాకు కూడాయిరి రవాణా నిలిచిపోయిందని తెలిపారు.

వరదలకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం తీవ్రతరం చేసింది. వరదలకు గురైన ప్రజలకు ఆశ్రయం కల్పించేందుకు శివసాగర్, లక్ష్మీపూర్ జిల్లాలలో అనేక సహాయ శిబిరాలు నెలకొల్పబడ్డాయి

నీటి గుంటలో మొసళ్లు

బరోడా జులై 18

నగరంలోని ఆలువాడా రోడు వెంట గల నీటి గుంటలో మూడు మొసళ్ళు చేరాయి

వీని సంక్షేమానికి యస్ ఆర్ పి భద్రతను కావలా పెట్టారు.

నగరంలోగుండా పోయే విశ్వామిత్ర నదిలోకి అత్యావరణ్యం నుండి వదలిన నీటితోపాటు అవిపడ్డ వుండవచ్చునని, వరదనీటితో విశ్వామిత్రి పొంగినపుడు ఇవి నగరంలో ప్రవేశించి వుండవచ్చునని భావిస్తున్నారు.

ప్రముఖ సోవియట్ రంగస్థల నటుడు యాన్షిన్ మృతి

మాస్కో, జులై 17

సోవియట్‌లో ప్రముఖ రంగస్థల నటుడైన మైకెల్ యం. యాన్షిన్ మరణించినట్టు సోవియట్ టెలివిజన్ నేడు తెలిపింది.

ఆయన వయస్సు 75 సంవత్సరాలు.

మాస్కోలోని టాగన్‌స్కి నాటకశిక్షణాలయ ప్రొడ్యూసర్‌గా ఆయన 19 0 నుండి వుంటున్నారు.

జూట్ మిల్లులసమ్మె ప్రభుత్వ వైఖరి

కలకత్తా, జులై 18

జూట్ పరిశ్రమను జాతీయంచేసే కార్యక్రమమేదీ ప్రభుత్వం తలపెట్టలేదనీ, కాని సామర్థ్యం కనబరచనటువంటి మిల్లుల మేనేజ్‌మెంటును స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ డి పి దరోపాధ్యాయ నేడిక్కడ పత్రికలవారితో అన్నారు.

కొందరు ఆంధ్రానీయవ్యక్తుల తప్పుడు నిర్వహణవల్ల మిల్లులు మూతపడుతున్నాయని ఏదైతయూనిట్ స్వాధీనంచేసుకున్నపుడు తప్పకుండా మేనేజ్‌మెంటుకు పాల్పడిన వారినికొత్త మేనేజ్‌మెంటులోకి తీసుకోనడం జరగదని ఆయన అన్నా .

ఈ సంవత్సరం ముడి జనుము కొనుగోలుకు డబ్బుకొరత సమస్యగా వుండబోదని ఆయన ఉత్పత్తిదారులకు హామీ యిచ్చారు. క్వింటాలు కనీస ధర రు. 135 లభిస్తుందని ఆయన అన్నారు

ప్రస్తుత రెట్లుతోనైనా చేరం కొగ్గుకునువి యోగిస్తే మనవిల్లలు 600సంవత్సరాలవరకుసరిపోతాయని ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

కొగ్గును ఎగుమతి చేసినదో దేశం కొరతను ఎదుర్కొనవలసి వస్తుందని ఒక రకపత్రికలవారు మంత్రి పై హెచ్చరిక మిచ్చారు.

ప్రస్తుత సంవత్సరంలో నిర్ణయించిన రు. 4000 ల ఎగుమతి లక్ష్యాన్ని సాధించగలమనే అభిప్రాయాన్ని మంత్రి వెలిబుచ్చారు.

గవర్నరు వద్దకు రాయబారం

చిత్తూరుజిల్లా హరిజన, గిరిజన సహకార వ్యవసాయ సంఘ నిర్ణయం

తిరుపతి, జులై 17

చిత్తూరు జిల్లాలో హరిజన అభివృద్ధి కార్పొరేషన్ క్రింద ఏర్పాటు చేయబడిన సమిష్టి సహకార వ్యవసాయ సంఘాల పరిస్థితిపై రాష్ట్ర గవర్నర్ వద్దకు రాయబారం పోవాలని జిల్లా హరిజన గిరిజన సహకారవ్యవసాయసంఘం నిర్ణయించింది

ఈ సంఘ సమావేశం తిరుపతిలో జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ వి. పెద్దన్న అధ్యక్షతన యిటీవల జరిగింది. శ్రీయుతులు డి చెంగల్రాయన్న, కె కృష్ణముదురం, ఎ వజ్రవేలు వి. సూర్యారావు, కె చెంగయ్య, ఇ పెంచిలయ్యలను రాయబార కమిటీగా సమావేశం నిర్ణయించింది.

ఈ జిల్లాలో హరిజనాభివృద్ధి కార్పొరేషన్ క్రింద వందకుపైగా సమిష్టిసహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేసి లక్షల కొలది డబ్బువ్యయం చేస్తున్నప్పటికీ హరిజనులకు న్యాయం జరగట లేదని. హరిజనులకు కొనమైకొపై టీలకిచ్చినప్రయోజనమితిరిగి ప్రయోజేటు వ్యక్తులకు వత్తాటవ్వడం వంటి అన్యాయాలు జరుగుతున్నాయని సమావేశం అభిప్రాయ పడింది.

ఈనాయారకార్యక్రమానికి నాయకత్వం వహించాల్సిందిగా జిల్లాకాంగ్రెస్ కమిటీకార్యదర్శి టి.టి.గ కార్యదర్శి శ్రీ సి వి. సిద్ధయ్య మూర్తిని సభ్యులంతా అభ్యర్థిస్తూ తీర్మానించారు.

జిల్లా కమిటీ ఏర్పాటు

చిత్తూరుజిల్లా సహకార వ్యవసాయ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీ వి. పెద్దన్న అధ్యక్షులుగా, శ్రీ వి. సూర్యారావు శ్రీ కె. కృష్ణ సుందరం ఉపాధ్యక్షులుగా, శ్రీ డి. చెంగల్రాయన్న ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎ. వజ్రవేలు సహాయ కార్యదర్శిగా, శ్రీ కె చెంగయ్య, శ్రీ ఎం. చిన్న కృష్ణయ్య కోశాధికారులుగా, మరో 20 మంది సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

వ్యవసాయ కార్మికుల సమోదు ఉద్యమం

కేరళ మంత్రి వివరణ

కొట్టాయం జులై 18

కేరళలోని వ్యవసాయ కార్మికులను వ్యవసాయ కార్మిక చట్టంక్రింద సమోదు చేసేందుకు వచ్చేనెలలో నెల రోజులపాటు ఒక ఉద్యమాన్ని నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ వక్కం పురుషోత్తమన్ నేడిక్కడ చెప్పారు

అలెప్పి, కొట్టాయంజిల్లాల అధికారులవ్యవసాయ కార్మికులప్రతినిధులమధ్య సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగాఅన్నారు వ కాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారులు పేర్లను సమోదు చేసుకునేందుకు ప్రతినిధులే సూచనలివ్వాలని ఆయన చెప్పారు.

అలెప్పిజిల్లాలో 50 వేలమంది, కొట్టాయం జిల్లాలో 9 వేలమంది వ్యవసాయ కార్మికులను ఇప్పటికి సమోదు చేయటంజరిగిందని చెప్పారు.

ఈ పట్టాన్ని అమలుపరచటంలో సహకరించవలసిందిగా ట్రేడ్ యూనియనేతర వ్యవసాయ కార్మికులకు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

దక్షిణాఫ్రికా ప్రజల పోరాటానికి తోడ్పాటుగా సంఘీభావ వారోత్సవం

శ్రీ పుల్లారెడ్డి విజ్ఞప్తి

విజయవాడ, జులై 18

దక్షిణాఫ్రికాలో శ్వేత జాతి మైనారిటి పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతున్న దక్షిణాఫ్రికా ప్రజలకు మద్దతుగా జులై 24 నుండి 31 వరకు సంఘీభావ వారోత్సవం పాటించి రాష్ట్రంలోని అన్ని జిల్లా, తాలూకా ముఖ్య కేంద్రాలలో యువజన సమాజ్య, విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు ప్రదర్శనలు, బహిరంగసభలు నిర్వహించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ యువజన సమాజ్య ప్రధాన కార్యదర్శి ఎ పుల్లారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సభలు-సమావేశాలు

భీమవరం తాలూకా కల్లుగీత కార్మిక సంఘం కార్యకర్తల, కల్లుగీత సహకార సంఘాల అధ్యక్షుల విస్తృత సమావేశం భీమవరంలో ఈనెల 21 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అధ్యక్షులు వర్కర్ సంఘ భవనంలో జరుగుతుంది.

క్రీడారంగం

ఒలింపిక్ హాకీ పోటీలు :

అర్జెంటైనాపై భారత్ విజయం

మాంట్రియర్, జులై 18

మాంట్రియర్ ఒలింపిక్స్ క్రీడలలో హాకీ పోటీలలో పూల్ 'ఎ' లో భారత్ జట్టు 4-0 గోలతో అర్జెంటైనా జట్టును ఓడించింది

దక్షిణ అమెరికాఖండం ఛాంపియన్లయిన అర్జెంటైనాను ఓడించడానికి భారత్ జట్టు అద్భుతంగా ఆడింది. మొత్తం నాలుగు గోలలో పెనాల్టి కార్నర్ద్వారా ఒక గోల్, ఇన్‌సైడ్ లెఫ్ట్ వింగ్ సింగ్ రెండు, ఇన్‌సైడ్ రైట్ వింగ్ ఒకటి రీప్ డి పెండెంట్ ఒకటి సాధించారు

1975 వరల్డ్ కప్ పోటీలలో భారత జట్టు అర్జెంటైనా జట్టుచేతిలో ఓటమి పొందింది. అయితే చివరకు 1975 వరల్డ్‌కప్ హాకీ ఛాంపియన్ షిప్ భారత్ సాధించింది.

ఆస్ట్రేలియా గెలుపు

హాకీ పోటీలలో పూల్ 'ఎ' లో మరొక పోటీలో ఆస్ట్రేలియా జట్టు 1 0 గోలింతో సలేషియాను ఓడించింది.

తూర్పు జర్మనికి మొదటి బంగారు పతకం

ఒలింపిక్ ఫ్రీ సైలర్ పోటీలో జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు చెందిన ఇవే పొట్టిక్ విజేతగా అనధికారికంగా ప్రకటించబడింది. ఈ విజయాన్ని అధికారయుతంగా ధృవీకరించిన అనంతరం 21 వ ఒలింపిక్ క్రీడలలో పొట్టిక్ మొట్టమొదటి బంగారు పతకం సాధించినట్లవుతుంది.

మహిళల ఈతలో మొదటి ఒలింపిక్ రికార్డు

మహిళల వంద మీటర్ల ఫ్రీస్టైలర్ ఈత పోటీలలో తూర్పు జర్మనీకి చెందిన క్రిస్టా ప్రిమెర్ మొదటి ఒలింపిక్ రికార్డును సాధించింది. ఈమె 190 మీటర్లను నేడు 58 95 సెకండ్లలో చేరుకుంది

1972 లో మ్యూనిచ్ ఒలింపిక్ పోటీలలో గత ఒలింపిక్ రికార్డు 58.59సెకండ్లు అమెరికాకు చెందిన వండీ నైట్లన్ పేరు కొల్పాడు.

సోవియట్ సైకిల్ జట్టుకు బంగారు పతకం

100 కిలోమీటర్ల సైకిల్ పోటీలో సోవియట్ సైకిల్‌జట్టు 2 గంటల 8 నిముషాల 53 సెకండ్లలో చేరుకుని బంగారు పతకాన్ని సాధించింది.

2 గంటల 9 నిముషాల 18 సెకండ్లలో 100 కిలోమీటర్లను చేరుకుని పోలాండ్ జట్టు రజత పతకాన్ని సాధించింది. డెన్మార్క్ జట్టుకు తృతీయ స్థానం లభించింది.

శ్రీ బూటాసింగ్ పయనం

న్యూఢిల్లీ, జులై 18

మాంట్రియర్‌లో జరుగుతున్న ఒలింపిక్ క్రీడలకు హాజరయ్యేందుకు డిప్యూటీ రైల్వే మంత్రి, అమెచ్యూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బూటాసింగ్ నేడిక్కడ నుండి బయలుదేరి వెళ్ళారు.

ఒలింపిక్ పంపం సమావేశాలకు, అంతర్జాతీయ అమెచ్యూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ సమావేశాలకు, ఎన్నికలకు ఆయన హాజరవుతారు.

ఒలింపిక్స్‌లో తిరిగి ఈజిప్ట్

మాంట్రియర్, జులై 18

నిన్న ఒలింపిక్ క్రీడల ప్రారంభ ఉత్సవాన్ని బహిష్కరించిన ఈజిప్టు తిరిగి పోటీలలో పాల్గొనమన్నట్లు నేడు ప్రకటించింది.

దక్షిణాఫ్రికాలో క్రీడా సంబంధాలు జరిగిన న్యూజిలాండ్ పాల్గొంటున్నందుకు నిరసనగా నిన్న ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన 21 దేశాలలో ఈజిప్టుకూడా వుంది.

యూనివర్సిటీలలో సకాలంలో పరీక్షల నిర్వహణ పునరుద్ధరణ

న్యూఢిల్లీ, జులై 18

యూనివర్సిటీ అవరణలలో శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనడంతో నిర్ణీత కాలంలో పరీక్షలను నిర్వహించడం పునరుద్ధరించబడింది. గత సంవత్సరం నుండి అత్యవసర పరిస్థితి వున్నకాలంలో సాధించ

ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కృతికి వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యకృషి

రాష్ట్ర మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ భూపేష్ ఉద్ఘాటన

హైదరాబాద్, జులై 18

ముస్లిమ్ మైనారిటీ సమస్యలు ఒక్క ముస్లిమ్‌లవి కావు. అవి మొత్తం జాతి సమస్యలు. లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థకే సమస్యలు. వాటి పరిష్కారానికై జరిగే ఉద్యమం, పోరాటంలో మొత్తం జాతీయ ప్రజాతంత్ర శక్తులన్ని భాగస్వామ్యం వంచుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా ఉద్ఘాటించారు.

ప్రజాతంత్రశక్తుల ఆధ్వర్యాన ముస్లిమ్ మైనారిటీల సమస్యలపై ఏర్పాటు చేయబడిన రాష్ట్ర మహాసభలో పాల్గొనేందుకు ఆయన రాష్ట్రానికి విచ్చేసి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ముస్లిమ్‌లు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతున్నారంటే, అది ఎవరో ఒకరు అడగడం, మరొకరు వితరణతో యివ్వడం ఎంతమాత్రం కాదన్నారు. అది రాజ్యాంగం ప్రకారంఈదేశ ప్రజలకు న్యాయంగావచ్చిన హక్కులను యివ్వడంమాత్రమే అని హర్షధ్వానాలమధ్య శ్రీ భూపేష్ ఉద్ఘాటించారు.

దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు పోరాటం కొనసాగుతున్న యీ దశలో యీ సభ ఎంతో ప్రాధాన్యతగల ఘటన అని అన్నారు.

జాతి జీవనంలో సెక్యులరిజం ఈ నాటికి ఒక జీవనమైన ప్రధానాంశం. రాజ్యాంగంలో సెక్యులరిజాన్ని చేర్చడం నైతికంగా, రాజకీయంగా మరింత విస్తృతను సూచిస్తుంది.

దేశంలో ప్రధానమైనారిటీలు ముస్లిమ్‌లు. ప్రపంచంలో అత్యధిక ముస్లిమ్‌జనాభాగలదేశాలలోభారతదేశంముందువరుసలో ఉంది. ఈదేశపాంథ్యాత్మిక వైవిధ్యానికి, నాగరికతల అభివృద్ధికి ముస్లిమ్‌లు నిర్వహించిన పాత్ర ఎంతో గురుతరమైంది. సంగీతం, సాహిత్యం, కళలు అన్నింటిలో వారి పాత్ర వుంది.

మైనారిటీలు సమస్యలను ఎదుర్కొంటున్నారంటే అదిమొత్తం దేశ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం ఎదుర్కొంటున్న సమస్యలుగా అర్థం చేసుకోవాలి. వారి సమస్యలను పరిష్కరించక పోవడమంటే వారి హక్కులను తిరస్కరించడమే. న్యాయ గ్రంథాలలో, రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు అందరికీ వుండాలి. వాస్తవాన్ని చూస్తే మైనారిటీలకు అవి అందుతున్నాయని గుండెలమీద చేయి వేసుకొని చెప్పగలమా? లేదు. జీవిత వాస్తవాలు మరోలా వున్నాయి. వారి హక్కులు వారికి అమలు జరిగేలా చూడడం అందరు గొంతెత్తి నినదించడం ప్రతి ప్రజాతంత్రవాది కర్తవ్యం. మతోన్మాదం ఏ మతంలో వున్నా అది నిషేధించదగినదే. అయితే మైనారిటీ మతవాదుల మతోన్మాదం మరింత ప్రమాదకరమైంది.

భారత పాకిస్తాన్‌ల మధ్య తిరిగి సత్సంబంధాలు ఏర్పడటం హర్షదాయకమైన విషయం. నిప్పూ ఒప్పందం ఉత్తేజంతో నూతన అధ్యాయాన్ని ప్రారంభించాలి. దాని వల్ల రెండు దేశాల్లోని మతోన్మాదులు బలహీనపడతారు. మైనారిటీలకు భద్రత ఏర్పడుతుంది

అధికారంలోను పదవులలోను మతోన్మాద భావాలు గల వారు ఉండటం దాని ప్రమాదం పోలీసుశాఖ పరిపాలనా యంత్రాంగంలో వున్నత పదవులలో ఇలాంటివారు వున్నారన్న విషయం ముఖ్యమంత్రుల సమావేశంలోనే వెల్లడైంది

దాన్ని నిర్మూలించేందుకు ఏమైనా చర్యలు తీసుకున్నామా అన్నవిషయాన్ని మన మనస్సుల్లో మననం చేసుకోవాలి జాతీయ సమైక్యతా మండలి సమావేశం నిర్ణయాలు ఎంతవరకు అమలుపరచగలిగాం అని ప్రశ్నించుకోవాలి.

ఐ. ఎ. ఎస్., ఐ పి యస్. అధికారులు, న్యాయమూర్తులు, కేంద్రం, రాష్ట్రాలలో ప్రభుత్వ కార్యదర్శులు, చివరకు పోలీసుఇన్‌స్పెక్టర్ల స్థాయిలో సైతం ముస్లింలు ఎంతోమంది వున్నారు. వారిజనాభా తగినంత ప్రాతినిధ్యంవున్నదా? సెక్యులరిజంఅన్నది అలంకారంలాప్రైవేటువిషయం కాదు. అమలు పరచాలి ఈ విధ్యార్థుల మధ్యలో చదువు నిలిపివేస్తున్న వారి సంఖ్య ఎంత? వీటికి కారణాలేమిటి? వారెందుకు ఉన్నత పదవులకు వెళ్ళలేక పోతున్నారు? ఇవన్నీ కూలంకషంగా పరిశీలించాలి

స్వాతంత్ర్యానంతర్వి 30 సంవత్సరాలు అయినాయినాటికీ ప్రభుత్వవున్నతపదవులలో కనీసం 30 మంది డిప్యూటీ కార్యదర్శులైనా ముస్లిమ్ మైనారిటీల వారు లేకపోవడం విచారించదగినవిషయం.

వారికి అవకాశాలులేవని సాకుచెప్పడం అర్థరహితం. శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో మైనారిటీల వారు నైపుణ్యం పెంపొందించుకోవటానికి ప్రత్యేక శ్రద్ధ వహించి అవకాశం కల్పించాలి

మైనారిటీల సమస్య అంటే జాతీయ సమైక్యతా సమస్య. అభివృద్ధి నిరోధకుల సామాజిక పునాదులను తొలగించేందుకు జాతి సమైక్యతను పెంపొందించుకోవడం కు జరిగే మహత్తర పోరాటంలో ఇది ఒక ప్రధాన భాగం. ఈ మహాసభ ఆశయాలు జాతీయ పురోగతి, సెక్యులరిజం, ప్రజాస్వామ్యానికి అంకితమైనవని శ్రీ భూపేష్ ఉద్ఘాటించారు.

అత్యంత ఉత్సాహ వాతావరణంలో సభ

పాత బస్తీలోని హవేలీమంజిలేగం ప్రాంగణంలో మహాసభ జరిగింది

సరిగ్గా ఉదయం 9 గంటలకల్లా అత్యంత ఉత్సాహకర వాతావరణంలో మహాసభ ప్రారంభమైంది వేదిక వెనుక మహాళల కోసం ప్రత్యేకంగా కేటాయించిన గదిలో బుర్కాధరిస్తులతో మహిళలు నిండిపోయారు. ఆ గది చాలక కొంతమంది వేదిక వెనుక వచ్చి కూర్చున్నారు.

వేదికమీద ముఖ్య మంత్రితోపాటు రెవెన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి మహాసభకు అధ్యక్షత వహించిన "నియాజ్" సంపాదకులు శ్రీ అబిద్ అలీఖాన్. కమ్యూనిస్టుపార్టీజాతీయసమితికార్యదర్శివర్గసభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా, కార్యవర్గ సభ్యులు శ్రీ మొహమ్మద్ సేన్, అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులు డాక్టర్ జడ్. ఎ అహ్మద్, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీతమ్మారెడ్డి సత్యనారాయణ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ హాయగ్రీవాచారి, శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎం హమద్ అలీ, శాసనమండలి డిప్యూటి ఛైర్మన్ శ్రీ ముఖనీర్ షా, మహాసభ సన్నాహక కమిటి కార్యదర్శి శ్రీ కె ఎల్. మహేంద్ర, ప్రదేశ్ నాయకులు శ్రీ వేముల సర్వోత్కృష్ట ఉపనాయకులు శ్రీ రజబ్ అలీ, పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి, ఇంకా చాలామంది కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్మిక నాయకులు ప్రముఖులు అసీనులయ్యారు.

సభారంభంలో హైదరాబాదు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహాసభ సన్నాహక కమిటి కార్యదర్శుల్లో ఒకరైన శ్రీ ఎస్ అర్. వెంకటేశం, నాయకులను వేదికపైకి ఆహ్వానించి మహాసభ ప్రాముఖ్యతను వివరించారు.

సన్నాహక కమిటీ ఉపాధ్యక్షులో ఒకరైన డిప్యూటీ స్పీకర్ శ్రీ రహమాన్ అలీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు.

జిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులేకాక రాజధానిలోని ఎలుపు మేధావులు, న్యాయవాదులు, వైద్యులు, విద్యావేత్తలు, కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఈ మహాసభ విశిష్టత.

ప్రధాన పెండాల్ క్రింద కుర్చీలుకాక మహాసభ స్థలి చుట్టూ రాగల అనేక సహస్రాంజలి"పై కూడా జనం కూర్చొన్నారు. అని దాదాపు అనేకమంది విలువైన నాయకుల ప్రసంగాలు విన్నారు.

ఉదయంనుండి దట్టంగా మబ్బులు మూసుకొని వున్నాయి. మధ్యలో వర్షం ప్రారంభమైనా ఎవరూ కదలలేదు.

మహాసభ పెండాళ్ళలోనే కాదుగాక మహాసభ జరిగే

హరిజనుల కిచ్చిన భూముల్లో ఆక్రమణదారుల తొలగింపుకు కఠిన చర్యలు:

దివిసీమ బంజరు రైతుల సభలో మంత్రి శ్రీ నరసారెడ్డి హెచ్చరిక

అవనిగడ్డ, జూలై 19

పారిశ్రామిక వెనుకబడినవర్గాలకు ప్రభుత్వం మంజూరు చేసి పట్టాలిచ్చిన భూమిలో గల ఆక్రమణదారులను తొలగించడానికి కఠిన చర్యలు గైకొనేందుకు ప్రభుత్వం వెనుకాడబోదని రెవిన్యూమంత్రి శ్రీ ఏ. నరసారెడ్డి స్పష్టం చేశారు.

ఈ నెల 12 వ తేదీన అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జరిగిన దివిసీమ బంజరు రైతుల మహాసభలో ప్రసంగిస్తూ ఒకే భూమికి ఇద్దరు ముగ్గురికి పట్టాలిచ్చిన సంఘటనలున్నాయని, యిటువంటి అవకతవకలు సృష్టించిన గ్రామాధికారులను, ఆ పై అధికారులనుకూడా శిక్షించడానికి కూడా ప్రభుత్వం వెనుకాడబోదని ఆయన హెచ్చరించారు.

గత సంవత్సరం మార్చి నెలాఖరున రాష్ట్రంలో 4 లక్షల మందికి వివిధ స్థలాలు మంజూరు చేయబడ్డాయని ఈ సంవత్సరం ఆరు లక్షల మందికి ఇళ్ళ స్థలాల పట్టాలివ్వడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ 20 అంగాల ఆర్థిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు పరుచుటలో అధికారుల, అనధికారుల సమన్వయం ఎంతో అవసరమన్నారు.

ఒకే భూమికి ఇద్దరు ముగ్గురికి పట్టాలిచ్చిన సంఘటనలు ప్రస్తావించి యిక ముందు యిటువంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కొంత మంది స్వార్థపరులు అమాయకులైన పేద ప్రజలను పెడతోవ పట్టించి వారి జీవనోపాధికి అంతరాయం కల్గించే చర్యలను ఆయన ఖండించారు.

మొవ్వ, అవనిగడ్డ సమితులలో 70 మంది హరిజనుల జీవనోపాధికి రు. లక్ష రుణాలను శాసన సభ్యులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు వంపిణీ చేశారు. 102 మంది హరిజనులకునివేశనస్థలాలను రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి వంపిణీ చేశారు. మహాసభ తర్వాతలో పలువురు అనధికారులు అధికారులు పాల్గొన్నారు. శ్రీ కాళ్ళిలిగడ్డ జగన్నాథరావు వందన సమర్పణ చేశారు.

కొత్త మాజేరులో ఉన్నత పాఠశాల

కృష్ణాజిల్లా దివిలూకా కొత్తమాజేరు గ్రామములో నూతనముగా మంజూరు కాబడిన పరిషదున్నత పాఠశాలకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఈనెల 13 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణముల మెరుగుదల కొరకు ప్రభుత్వం ఎక్కువగా ఉపాధ్యాయులనివ్వ గలదని అన్నారు. పరిశాల ప్రధానాచార్యులైన శ్రీ గోలి వెంకటపతిని అభినందించారు. శ్రీ వెంకటపతి ఉన్నత పాఠశాల ఏర్పాటుకు రు. 25 వేలు విరాళంగా అందజేశారు.

నిడుమోలు వియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ యీ సంవత్సరములో మంజూరైన పాఠశాల యింతవరకు యిదొక్కటే అని అన్నారు.

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ జిలాలో ఎక్కువ ఉన్నతపాఠశాలలున్నప్పటికీమారేడుమాటి గ్రామములో ఉన్నత పాఠశాల ఎంతో అవసరమనీ యీ పాఠశాల చుట్టుప్రక్కల సరిగా రహదారి సౌకర్యాలులేని ఎడెనిమిది గ్రామాలవారికి ఎంతో ప్రయోజనమైందనీ పేర్కొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. వి. వెంకట సుబ్బన్న మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెంపుదలకోసం ప్రభుత్వం ఎన్నో నూతన పద్ధతులు అవలంబిస్తూందనీ ప్రత్యేకశిక్షణలు ఏర్పాటు చేయ వలసి యున్నదనీ ఇటీవలనే మంజూరుచేసిన కేరళ కమ్యూనిస్టు విద్యావిధానాన్ని అమలుజరుపుతున్నదనీ శ్రీ దామోదరన్ వగైరాల మృతికి సంతాపం తెలియజేసింది

ముందుగా తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి లోకం వెంకటేశ్వరరావు ప్రస్తుత పరిస్థితిలో దేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న కీలకమైన పాత్రను వివరించి మన కర్తవ్య నిర్వహణకు విద్యాభివృద్ధి ఎంతగానో అవసరమనీ కనుక పార్టీ విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

జిలా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు తమనుద్దేశించి ప్రసంగంలో ప్రస్తుతం మనముందున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ కర్తవ్యాలను సోదాహరణంగా వివరించారు. నేటి కీలక దశలో పార్టీ తన చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చ గలగడానికి విద్యాభివృద్ధి చెందుతున్నదనీ, అందుకు ప్రతిపార్టీ సభ్యుడూ పార్టీ నిర్మాణ పోరాటంలో భాగస్వాములు కావాలనీ అన్నారు;

పార్టీ కార్యకలాపాలు, నిర్మాణంపై శ్రీ యం. యల్ యన్. రావు ప్రవేశపెట్టిన టౌన్ కమిటీ నివేదిక తర్వాత అనంతరం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

టౌన్ కమిటీ తరపున ప్రవేశపెట్టబడిన 11 మంది సభ్యులతో నూతన కార్యవర్గ వివరాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది

కార్యవర్గ ఎన్నిక తరువాత జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి ప్రస్తుతం పట్టణంలో పార్టీ పరిస్థితిని వివరిస్తూ ఇటీవలి కాలంలో అభివృద్ధి చెందుతున్న ట్రేడ్ యూనియన్ కార్యకర్తలను, యువ కార్యకర్తలను, పార్టీనిర్మాణ పథంలోనికి యిముడ్చుకొనడం పార్టీ తక్షణ లక్ష్యంగా వుండాలన్నారు.

తరువాత నూతనకార్యవర్గం సమావేశమై కార్యదర్శిగా శ్రీ యం. యల్. యన్. రావును, సహాయ కార్యదర్శిగా శ్రీ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు (వి. వి.)

వాణిజ్యమండలి మెమొరాండం

అమలాపురం, జూలై 19

అమలాపురంలో కోనసీమ సెంట్రల్ బ్యాంకు హాల్‌లో వాణిజ్య మండలి ఉపాధ్యక్షులు శ్రీ బోకన్ చెంద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ నరసింగరావుకు వాణిజ్య మండలి తరపున మెమొరాండం యివ్వబడింది.

బస్సులను క్రమబద్ధం చేయాలని, ఎక్స్‌ప్రెస్‌బస్సులు ముమ్మిడివరంమండి వేయాలని కోరారు.

శాసన సభ్యులు శ్రీయుతులు కె. ప్రభాకర రావు, బి. గోపాలకృష్ణ, పి. కె. రావు, బాబాజీ తరపున శ్రీ కొల్లి సూర్యనారాయణ, యింకా శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ప్రయాణీకుల సౌకర్యార్థం అనేక సూచనలు చేసి, ప్రయివేట్ బస్‌లలో పని చేసిన వారందరినీ ఆర్. టి. సి. లోకి తీసుకోవాలని కోరారు.

చైర్మన్ సమాధాన మిస్తూ కొన్ని విషయాలు తప్పనిసరియైనవి. వీటన్నిటినీ పరిశీలించి సాధ్యమైనంతలో పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి జిల్లాకు రు. 2 లక్షల బడ్జెట్‌తో షెల్టర్లు నిర్మించే కార్యక్రమం అమలు చేస్తామని అన్నారు.

తొలుత శ్రీ గొర్తి సూర్యనారాయణ స్వాగతం చెప్పారు. (వి. వి)

తొత్తరమూడి పిర్కా గీత కార్మిక సదస్సు

అమలాపురం, జూలై 17

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకా తొత్తరమూడి పిర్కా దింపు కార్మికుల, గీత కార్మికుల సదస్సు ముత్తేశ్వరంలో యీనెల 12 న శ్రీ కమూల కృష్ణారావు అధ్యక్షతన జరిగింది.

150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ వి. రాజారావు సభ ఉద్దేశం వివరించారు

జిల్లా కల్లుగీత కార్మికసంఘ అధ్యక్షులు అప్పారావు శ్రీ బొమ్మెటి నాగేశ్వరరావు 20 అంశాలు, ప్రతిపత్తి విధానాలు వివరించారు.

శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి వ్యవసాయ కార్మికుల, దింపు కల్లుగీత కార్మికుల ఐక్యతా అవసరాన్ని వివరించారు.

గీత కార్మికులకే చెట్లపై హక్కు వుండాలని, కూలిరేట్లు చట్టం అమలు జరపాలని, నష్టపరిహారం చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరుతూ సదస్సు తీర్మానాలు చేసింది.

విద్యుత్ డివిజనల్ ఇంజనీరితో రైతు సంఘనాయకుల చర్చలు

హైదరాబాద్, జూలై 17

విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం పై రైతులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టువారి చేసిన ఉత్తర్వుల అమలుగురించి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య, కృష్ణా జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వంగాని జగన్నాథరావు విద్యుత్‌కోర్డు డివిజనల్ ఇంజనీరును కలసి చర్చించారు.

హైకోర్టులో రిట్, పిటిషన్లు దాఖలు చేసిన 20 వేలమంది రైతులలో కోర్టుకు 500 మంది మాత్రమే దరఖాస్తులు పెట్టుకున్నారని, అవి జిల్లాల సూపరింటెండెంటు ఇంజనీర్లకు విచారణ నిమిత్తం పంపించబడ్డాయని, వారు విచారణ జరుపుతారని, ఆ విచారణలో విద్యుత్ సరఫరా సరిగా జరగని రైతులకు 1974 కనీస గ్యారంటీ రద్దు చేయబడుతుందని, 1975 డిసెంబరు వరకు కనీస గ్యారంటీ మాత్రమే వసూలు చేయబడుతుందని, 1975 జనవరి నుండి వసూలు చేసిన నెలవారీ హార్స్ పవర్ గ్యారంటీని కూడా 1975 కనీస గ్యారంటీ క్రింద అమలుపట్ట బడుతుందని డివిజనల్ ఇంజనీరు తెలిపారు

ఈ విషయాన్ని గమనించి విచారణ సమయంలో రైతులందరూ సమీకృతమై తమ వాదనను సమర్థవంతంగా కోర్టువారి ముందు వినిపించగలరని శ్రీయుతులు పూల సుబ్బయ్య, వంగాని జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్.టి.సి. చైర్మన్‌కు మెమొరాండాలు

— అమలాపురంలో

అమలాపురం, జూలై 17

ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ వి. నరసింగరావు అమలాపురం వచ్చిన సందర్భంగా ఈ నెల 12 న అమలాపురం బస్సు డిపోలో వివిధ సంఘాల ప్రతినిధి వర్గాలు మెమొరాండాలు సమర్పించాయి.

ప్రయాణీకుల సౌకర్యార్థం బస్సు లు ఎక్కువ వేయాలని, షెల్టర్లు కట్టాలని, హైదరాబాద్, భద్రాచలం, శ్రీశైలం లకు ఎక్స్‌ప్రెస్ బస్సులు వేయాలని, పాలకొల్లు ప్రాంతాలకు బస్సులు నడపాలని మొదలయిన కోర్కెలు తెలిపారు

ముందుగా చైర్మన్ డిపో నిర్మాణాన్ని పరిశీలించారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ తరపున, కమ్యూనిస్టుపార్టీ తరపున, తీయతులు టి. వి. రావు రావు (డిపో సమితి కన్వీనర్), చింతపల్లి కృష్ణమూర్తి, తాలూకా పార్టీ సహాయ కార్యదర్శి), జి. ధనరాజు, డి. తులసి రావు మెమొరాండా లిచ్చారు. వాటిని పరిశీస్తామని చైర్మన్ చెప్పారు.

ఎంప్లాయీస్ సహకార సంఘ చైర్మన్ ప్రసంగిస్తూ ఈ డివిజన్ లో మంచి పరిశీలనాధ్యాయని, కార్మికులు మరింత క్రమశిక్షణతో మెలగాలని అన్నారు.

సహకరిస్తూ యీ సంవత్సరములో మంజూరైన పాఠశాల యింతవరకు యిదొక్కటే అని అన్నారు.

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ జిలాలో ఎక్కువ ఉన్నతపాఠశాలలున్నప్పటికీమారేడుమాటి గ్రామములో ఉన్నత పాఠశాల ఎంతో అవసరమనీ యీ పాఠశాల చుట్టుప్రక్కల సరిగా రహదారి సౌకర్యాలులేని ఎడెనిమిది గ్రామాలవారికి ఎంతో ప్రయోజనమైందనీ పేర్కొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. వి. వెంకట సుబ్బన్న మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెంపుదలకోసం ప్రభుత్వం ఎన్నో నూతన పద్ధతులు అవలంబిస్తూందనీ ప్రత్యేకశిక్షణలు ఏర్పాటు చేయ వలసి యున్నదనీ ఇటీవలనే మంజూరుచేసిన కేరళ కమ్యూనిస్టు విద్యావిధానాన్ని అమలుజరుపుతున్నదనీ శ్రీ గాంధీ, యిటీవలనే మరణించిన కేరళ కమ్యూనిస్టు విద్యావిధాన నిర్మాతలలో ఒకరైన శ్రీ దామోదరన్ వగైరాల మృతికి సంతాపం తెలియజేసింది

ముందుగా తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి లోకం వెంకటేశ్వరరావు ప్రస్తుత పరిస్థితిలో దేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న కీలకమైన పాత్రను వివరించి మన కర్తవ్య నిర్వహణకు విద్యాభివృద్ధి ఎంతగానో అవసరమనీ కనుక పార్టీ నిర్మాణ పోరాటం అత్యంత అవసరమనీ అన్నారు.

తరువాత తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ నల్లా వీరరాఘవయ్య మాట్లాడుతూ పట్టణంలోని వివిధ పేటలలో గణనీయమైన సంఖ్యలో వున్న రైతాంగం సమస్యల పట్ల పార్టీ ప్రత్యేక శ్రద్ధచూపి రైతుసంఘం నిర్మాణానికి కృషి చేయాలన్నారు.

జిలా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు తమనుద్దేశించి ప్రసంగంలో ప్రస్తుతం మనముందున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ కర్తవ్యాలను సోదాహరణంగా వివరించారు. నేటి కీలక దశలో పార్టీ తన చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చ గలగడానికి విద్యాభివృద్ధి చెందుతున్నదనీ, అందుకు ప్రతిపార్టీ సభ్యుడూ పార్టీ నిర్మాణ పోరాటంలో భాగస్వాములు కావాలనీ అన్నారు;

పార్టీ కార్యకలాపాలు, నిర్మాణంపై శ్రీ యం. యల్ యన్. రావు ప్రవేశపెట్టిన టౌన్ కమిటీ నివేదిక తర్వాత అనంతరం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

టౌన్ కమిటీ తరపున ప్రవేశపెట్టబడిన 11 మంది సభ్యులతో నూతన కార్యవర్గ వివరాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది

కార్యవర్గ ఎన్నిక తరువాత జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి ప్రస్తుతం పట్టణంలో పార్టీ పరిస్థితిని వివరిస్తూ ఇటీవలి కాలంలో అభివృద్ధి చెందుతున్న ట్రేడ్ యూనియన్ కార్యకర్తలను, యువ కార్యకర్తలను, పార్టీనిర్మాణ పథంలోనికి యిముడ్చుకొనడం పార్టీ తక్షణ లక్ష్యంగా వుండాలన్నారు.

తరువాత నూతనకార్యవర్గం సమావేశమై కార్యదర్శిగా శ్రీ యం. యల్. యన్. రావును, సహాయ కార్యదర్శిగా శ్రీ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు (వి. వి.)

చీరాలలో గ్రంథాలయాల చట్టం సమీక్షా కమిటీ

చీరాల, జూలై 19

హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్పోటే అధ్యక్షతనగల ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాలచట్టం సమీక్ష కమిటీ మొన్న పేటమాలెం, చీరాలలో పర్యటించింది.

ఈ సందర్భంగా విర్వహించిన ఇంటర్వ్యూలో గ్రంథాలయాలకు సంబంధించిన ప్రముఖుల అభిప్రాయాలను తెలుసుకుంది

ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాల, యూనివర్శిటీ గ్రంథాలయాలతోసహా అన్ని గ్రంథాలయాలకు సంబంధించి ఒకే విధంగా కేంద్రాల గ్రంథాల వివరణ పట్టిక వుండేటట్లు చూడాలని ఈ కమిటీ అభిప్రాయపడుతున్నట్లు శ్రీ ఎక్పోటే తెలిపారు.

లైబ్రరీల మధ్య పరస్పరం పుస్తకాలను అన్యతెచ్చుకునే పద్ధతిని ప్రవేశపెట్టాలని, ఈ విధంగా చేసినట్లయితే పంపన్న, పేద గ్రంథాలయాల మధ్య అధిక సమన్వయానికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితిలో విద్యా కార్యక్రమం పరిస్థితిపట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రంథాలయాల పర్యవేక్షణకు దీనిని జరిపేటట్లు సూచించారు.

గ్రంథాలయాలకు సంబంధించిన పెట్టుబడులను ప్రస్తావిస్తూ, దీనికి ప్రత్యేక బడ్జెట్ ఎంతైనా అవసరముందని కమిటీ గట్టిగా అభిప్రాయపడుతున్న దన్నారు.

వేరుశనగ ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, జూలై 19

ప్రశాంతంగా పేరుకనగ పండించే రాష్ట్రాలలో గత సంవత్సరం అధికంగా వర్షాలు కురియడంవల్ల 1975-76 సంవత్సరం రికార్డు స్థాయి ఉత్పత్తి జరిగింది

గత మూడు సంవత్సరాల కరువు అనంతరం ఈ ఉత్పత్తి జరిగినట్లు తొలిదాయిలో ఉంటున్న అమెరికా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

పేరుకనగ ఉత్పత్తి 1974-75 లో 49.9 లక్షటన్నులుకాగా ప్రస్తుత సంవత్సరం 70 లక్షల టన్నులకు చేరుకోగలదని న్యూయార్క్ ఎకనిక "విదేశీ వ్యవసాయం" అనే శీర్షికలో ఆయన వ్రాశారు.

దేశంలో జరిగిన పేరుకనగ ఉత్పత్తిలో గుజరాత్ 25 శాతం ఉత్పత్తి చేసింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు తరువాత స్థానాలు పొందాయి.

హరిజనయువకులకు కరణం శిక్షణా కోర్సులు

తిరుపతి, జూలై 19

హరిజన బాలురకు "కరణాల" శిక్షణా కోర్సును చిత్తూరు లో శాసనసభ్యులు శ్రీ మునిస్వామి ప్రారంభించారు.

ఈ శిబిరంలో 25 మంది పాల్గొన్నారు.

6 నెలల శిక్షణా కాలంలో ఒక్కొక్కరికి నెలకివంద రూపాయల చొప్పున స్టయిపెండు ఇస్తూ, ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారికి కరణం ఉద్యోగాలిస్తారు. మన రాష్ట్రంలో యిటువంటి శిక్షణా కోర్సుల్లో ఇదే మొదటిది. జిల్లా కలెక్టర్ శ్రీ రాజాజీ హాజరయ్యారు శిబిరానికి ఆర్. డి. ఓ. శ్రీ ఈశ్వరరెడ్డి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారు. (వి. వి)

దరఖాస్తు చేసిన వారికి ఇళ్ళస్థలాలు

తెనాలి పట్టణ కమ్యూనిస్టు సమితి మహాసభ విజ్ఞప్తి

తెనాలి, జూలై 17

తెనాలి పట్టణంలో ఇప్పటివరకూ దరఖాస్తులు పెట్టిన దాదాపు 300 మందికి వెంటనే యిండ్లస్థలాలను కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 11 వ తేదీన జరిగిన పట్టణ 11 వ కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది

ఈ మహాసభకు శ్రీ వేము రామస్వామయ్య అధ్యక్షత వహించారు

మహాసభ ప్రారంభానికి ముందు గత మహాసభ జరుపవాత మరణించిన ముజిబురహ్మాన్, పన్నా, సుందర, దర్శి పానకాలరావు అమరుల్ల లక్ష్మీనరసింహారెడ్డి, గుంటూరు పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ గాంధీ, ఇటీవలనే మరణించిన కేరళ కమ్యూనిస్టు పుష్పగిరి నిర్మాత లోలో ఒకరైన శ్రీ దామోదరన్ వగైరాల మృతికి సంతాపం తెలియజేసింది

ముందుగా తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి లోకం వెంకటేశ్వరరావు ప్రస్తుత పరిస్థితిలో దేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న కీలకమైన పాత్రను వివరించి మన కర్తవ్య నిర్వహణకు విద్యాభివృద్ధి ఎంతగానో అవసరమనీ కనుక పార్టీ నిర్మాణ పోరాటం అత్యంత అవసరమనీ అన్నారు.

తరువాత తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ నల్లా వీరరాఘవయ్య మాట్లాడుతూ పట్టణంలోని వివిధ పేటలలో గణనీయమైన సంఖ్యలో వున్న రైతాంగం సమస్యల పట్ల పార్టీ ప్రత్యేక శ్రద్ధచూపి రైతుసంఘం నిర్మాణానికి కృషి చేయాలన్నారు.

జిలా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు తమనుద్దేశించి ప్రసంగంలో ప్రస్తుతం మనముందున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ కర్తవ్యాలను సోదాహరణంగా వివరించారు. నేటి కీలక దశలో పార్టీ తన చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చ గలగడానికి విద్యాభివృద్ధి చెందుతున్నదనీ, అందుకు ప్రతిపార్టీ సభ్యుడూ పార్టీ నిర్మాణ పోరాటంలో భాగస్వాములు కావాలనీ అన్నారు;

పార్టీ కార్యకలాపాలు, నిర్మాణంపై శ్రీ యం. యల్ యన్. రావు ప్రవేశపెట్టిన టౌన్ కమిటీ నివేదిక తర్వాత అనంతరం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

టౌన్ కమిటీ తరపున ప్రవేశపెట్టబడిన 11 మంది సభ్యులతో నూతన కార్యవర్గ వివరాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది

కార్యవర్గ ఎన్నిక తరువాత జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి ప్రస్తుతం పట్టణంలో పార్టీ పరిస్థితిని వివరిస్తూ ఇటీవలి కాలంలో అభివృద్ధి చెందుతున్న ట్రేడ్ యూనియన్ కార్యకర్తలను, యువ కార్యకర్తలను, పార్టీనిర్మాణ పథంలోనికి యిముడ్చుకొనడం పార్టీ తక్షణ లక్ష్యంగా వుండాలన్నారు.

తరువాత నూతనకార్యవర్గం సమావేశమై కార్యదర్శిగా శ్రీ యం. యల్. యన్. రావును, సహాయ కార్యదర్శిగా శ్రీ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు (వి. వి.)

దక్షిణమధ్య రైల్వేలో కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలు

హైదరాబాద్, జూలై 18

భారత రైల్వేలలో జూలై 16 నుండి 31 వరకు కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే దక్షిణ మధ్య రైల్వే బహుళార్థ ప్రయోజనాలుగల 31 కేంద్రాలను నిర్వహించాలని నిర్ణయించింది. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం, సికింద్రాబాద్ డివిజన్‌లోని వివిధ ఆరోగ్య కేంద్రాలలో వాటిని నిర్వహిస్తారు

వివిధ కేంద్రాలలో ఈ 15 రోజులలో 15 కుటుంబనియంత్రణ శిబిరాలు ఏర్పాటు చేయటానికి కూడా ఏర్పాట్లు చేసింది.

ఈ సందర్భంగా 20 అంశాల కార్యక్రమంపై చిత్ర ప్రదర్శన, బుర్రకథ, డ్రామా, ప్రదర్శనలను నిర్వహిస్తారు పరిమితి కుటుంబ సూత్రాన్ని రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబాలు అంగీకరించేవిధంగా వారిని చైతన్యవంతులను చేయటానికి, ఈ కార్యక్రమాలు ఉద్దేశించబడ్డాయి

రేడియో

బుధవారం జూలై 21
శక 1898 ఆషాఢ 30

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హెం.)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని: భగవద్గీత; 6.40 సుభాషితాలు 6.55 కొత్తపాటలు; 7.15 జానపద గేయాలు; 7-30 చిత్రసీమ; 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 జి. శేషగిరిరావు: వీణ; 12.20 హిందీ పాఠం; 1.00 చిత్రసీమ; 1.30 మహిళా సమాజం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 5.30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి); 5.45 జి. శేషగిరిరావు: వీణ; 6.35 గ్రామసీమలు; 7.45 మాటా - మంతీ; 7.15 ఇల్లు - వాకిలి; 8.00 మీరు కోరిన పాటలు; 8.45 లలిత సంగీతం; 9.30 వాద్యగోష్ఠి; 9.45 స్వరతరంగిణి; 10.30 వాతావరణ నూతన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (841 కి. హెం.)

6.00 వందేమాతరం, శుభోదయం; ప్రసార విశేషాలు; 6.10 భక్తి రంజని: దేశభక్తి గేయం, సత్యనారాయణస్వామి కీర్తనలు; 6.45 సూక్తిముక్తావళి. 6.50 పొంగల్ పనులు; 7.15 జానపద గేయాలు; 7.45 ఈ మధుపాట; 7.45 చిత్రతరంగిణి; 8.25 జిల్లా సమాచార లేఖ 8.30 అల్లాంరాజు సోమేశ్వరరావు: గానం; 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 అల్లాంరాజు సోమేశ్వరరావు: గానం; 1.00 చిత్రతరంగిణి; 1.30 మహిళా సమాజం; 2.10 ఉన్నత పాఠశాలలకు, 5.30 సంగీత శిక్షణ (వీణియర్లకు); 5.45 లలిత సంగీతం; 6.30 యువవాణి; 7.15 వందనీయులు; 7.45 వార్తాపాఠాలు; 8.10 ఉభయకుశలోపరి, 8.15 దీక్ష - చిన్న నాటిక; 8.25 రసమాధురి; 8.30 ప్రకటనలు; 8.35 వాద్యబృందం; 9.15 ప్రసంగం; 9.45 స్వర తరంగిణి; 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

322.6 మీ. (930 కి. హెం.)

ప్రసారము - I

6.00 వందేమాతరం, శుభోదయం; 6.05 భక్తిరంజని: శ్రీకృష్ణాష్టకం, సూర్యనారాయణ దీక్షితదాసు కృతులు; పుష్పాంజలి భక్తి గేయాలు; 6.40 ప్రసార విశేషాలు; 6.45 సూక్తిముక్తావళి; 7.45 మధురిమ.

ప్రసారం-II

12.05 మధుమంజరి; 1.05 రాజేశ్వరి సమ్మేళనం - వీణ.

(1.11 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

5.45 వాద్యగోష్ఠి; 6.25 ప్రసార విశేషాలు; 6.55 ఉమశంకుతులు; 8.00 రాగ లహరి, 8.30 ప్రసంగం; 9.30 వస్తాద్ సుల్తానా: గానం; 9.45 స్వరతరంగిణి - సంగీత పత్రికా కార్యక్రమం; 10.30 వాతావరణ నూతన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె)

కడప

(333.3 మీ. 900 కి. హెం.)

ప్రసారము I

6.00 వందేమాతరం; 6.10 భక్తి రంజని - యాదగిరి లక్ష్మీనృసింహ సుప్రభాతం, భక్తిగీతాలు; 6.40 సుభాషితాలు; 7.30 కర్ణాటక సంగీతం - మైసూర్ విదూర్ స్వామి అయ్యంగార్: వీణ; 8.30 చిత్తమంజరి - ప్రేమజీవులు, ప్రేమలు - పెళ్ళిళ్ళు, పూజ, రామయతండ్రి, రాజకోట రహస్యం, శాంతివిలాసం, కారద, స్నేహబంధం.

ప్రసారము - II

12.05 చిత్రహారి - వాటకోలరాయుడు నుండి; 1.00 సంగీతామృతం - రాజేశ్వరి సమ్మేళనం: వీణ, దేవి గాయత్రి: వీణ

ప్రసారము - III

5.45 ప్రాంతీయ సంగీతం 6.05 స్థానిక ప్రకటనలు; 6.10 రాయలసీమ ధరలు. 8.00 అభిరుచి; 9.30 ఎవి విజయం రూపకం

(మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె)

పెట్టుబడుల పెంపుకు 13 కంపెనీలకు అనుమతి

న్యూఢిల్లీ జూలై 19

13 కంపెనీలకు తమ పెట్టుబడులను రు. 63 కోట్లకు పెంచుకొనేందుకు అనుమతి అభిచింది.

కనకదుర్గా టాకీస్ విజయవాడ
ఉదయం 11 30 గంటల ఆట రజనీగంధ
రోజూ 3 ఆటలు దత్తపుత్రుడు

కొందరు ప్రేమ చిత్రం అన్నారు... మరి కొందరు శృంగార చిత్రం అన్నారు!!...
కానీ... పిల్లలు... పిల్లలు... మాత్రం... ఇది మా చిత్రమే!' అంటున్నారు!
రామరాజ్యంలో

నటరత్న, పద్మశ్రీ యన్.టి.రామారావు సమర్పించు రవిచిత్ర చిత్రము
మయ! ఏమిటదీ? మిమ్మల్ని మీరు మనుషులనేనా? ఆడపిల్లని ఇలా అన్యాయంగా కొడతారా.... తప్పుచేసేవాళ్ళని దండించే అధికారం మీకెవరిచ్చారు?
జులై 22 విడుదల!
నేరం నాదికాదు ఆకలిది
ఈస్ట్‌మన్ కలర్
NAVRANG
పూర్ణా రిలీజ్
విజయవాడ ఊర్వశి 70 mm A. C. మరియు వెంకటేశ్వర A. C. లలో ఉదయం పూట అడ్వాన్సు బుకింగ్ ఇవ్వబడుచున్నది.
"నేరం నాదికాదు ఆకలిది" చిత్రం ప్రదర్శించబోవు థియేటర్లలో ఈ చిత్రం యొక్క "పేకలు" (Playing Cards) అమ్మబడుచున్నవి.
వెల: రూ. 2.50 త్వరపడండి:

సోవియట్ బాల సాహిత్యము
సాహిత్య గ్రంథాలు

వా బాల్యం — గోర్కీ	5-50
గోర్కీ కథలు ,,	2-40
చేహోవ్ కథలు	2-75
రష్యాలో విప్లవదినాలు —ఎ. రీస్ విలియమ్స్	2-00
షోలహోవ్ కథలు	1-30
లెనిన్ కావ్యం — మయకోవస్కీ	1-25
తొలిఉపాధ్యాయుడు — ఐత్మాతోవ్	0-70
తల్లిభూదేవి — ,,	0-95
సెర్యోష ,,	1-00
రష్యన్ స్వభావము	0-20
ఐండినుండి వ్యోమ నౌకకు	1-50
చిన్నారి చిరుతలు	0-70
మెర్గేను—అతని మిత్రులు